సంపుటి : 18
సంచిక : 37
Vol : 18
Issue : 37





RNI NO: TEL/TEL/2009/28544

తెలంగాణ & ఆంధ్రప్రదేశ్

# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక

విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

కరీంనగర్, మంగళవారం 31 మార్చి 2026
Karimnagar, Tuesday 31 March 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00



WANTED

పీపుల్స్‌డైరీ దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను

సెంటర్లు

◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్

Cell : 9493019044
9618509859




## అగ్రరాజ్యం.. భారీ మూల్యం

- అనుకున్నదొక్కటి... అయ్యిందొక్కటి...
- అమెరికా, మిత్ర దేశాలకు చుక్కలు చూపించిన ఇరాన్

పీపుల్స్‌డైరీ-వెబ్‌డెస్క్ : యుద్ధం ప్రారంభానికి ముందు తమపై దాడిచేస్తే గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలు, ఆస్తులను చట్టబద్ధమైన లక్ష్యాలుగా పరిగణిస్తామని ఇరాన్ హెచ్చరించింది. గత నెల 28న అమెరికా- ఇజ్రాయెల్ సంయుక్త దాడులు ప్రారంభించడంతో హెచ్చరించినట్టుగానే వాటిని టార్గెట్ చేసుకుంది. ఇప్పటి వరకూ వందల క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేసింది. ఇప్పటికే అమెరికా కీలక గగనతల రక్షణ వ్యవస్థ థాడ్‌ను ధ్వంసం చేసింది. తాజాగా, ఆకాశంలో కమాండ్ సెంటర్‌గా పనిచేసే నిఘా విమానాన్ని ఇరాన్ పూర్తిగా నాశనం చేయడం గమనార్హం. గత నెల రోజులుగా జరుగుతోన్న యుద్ధంలో ఇరాన్‌కు జరిగిన నష్టం అటుంచితే.. అగ్రరాజ్యం భారీగానే మూల్యం చెల్లించుకుంటోంది. ఇప్పటికే థాడ్ క్షిపణి రక్షణ వ్యవస్థను ఇరాన్ నాశనం చేసింది. తాజాగా, పశ్చిమాసియాలో అమెరికాకు భారీ షాక్ తగిలింది. గల్ఫ్‌లో అమెరికా, దాని మిత్రదేశాల నిఘాకు అత్యంత కీలకమైన విమానం ఇరాన్ దాడిలో ధ్వంసమైంది. సౌదీ అరేబియాలోని ప్రిన్స్ సుల్తాన్ ఎయిర్ బేస్‌పై శుక్రవారం ఇరాన్ జరిపిన దాడిలో 'బోయింగ్ ఇు-3 సెంట్రీ' అనే అత్యాధునిక నిఘా విమానం తీవ్రంగా దెబ్బతింది. అమెరికా, దాని మిత్రదేశాల సైన్యాలకు కళ్లు, చెవుల్లా పనిచేస్తూ.. గగనతల కమాండర్ సెంటర్‌గా ఎయిర్‌బోర్న్ ఎర్లీ వార్నింగ్ అండ్ కంట్రోల్ సిస్టమ్ విమానం (మిగతా 2లో...)



## 'రియల్' హవా

- ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనూ జోరుగా స్థిరాస్తి వ్యాపారం
- హైదరాబాద్‌కు దీటుగా ప్రాపర్టీ ధరలు
- రాజధాని తర్వాత వరంగల్ అగ్రస్థానం
- జిల్లాల్లో జోరందుకున్న రియల్ వ్యాపారం

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : రియల్ ఎస్టేట్ హవా కేవలం హైదరాబాద్, ఔటర్ రింగ్ రోడ్ పరిసరాలకే పరిమితం కావడం లేదు. తెలంగాణలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనూ రియల్ ఎస్టేట్ వేగంగా పుంజుకుంటోంది. ఒకప్పుడు రాజధాని హైదరాబాద్ నగరానికే మాత్రమే పరిమితమైన భారీ ప్రాజెక్టులు ఇప్పుడు జిల్లాల వైపు చేస్తున్నాయి. దీంతో రాష్ట్ర స్థిరాస్తి ముఖచిత్రమే మారిపోతుంది. తెలంగాణ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ గణాంకాల ప్రకారం.. ప్రస్తుతం ప్రధాన జిల్లాల్లో సుమారు 1000 నివాస ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. ఇందులో రాష్ట్ర రెండో రాజధానిగా భావించే వరంగల్ 350 ప్రాజెక్టులతో అగ్రస్థానంలో నిలిచింది. ఇక్కడ ధరలు కూడా హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాలకు ధీటుగా పెరుగుతున్నాయి. వరంగల్‌లో డబుల్ బెడ్ రూం ఫ్లాట్ ధర రూ.50 లక్షల నుంచి రూ. 60 లక్షల వరకు ఉండగా.. 3బీహెచ్‌కే ధర రూ.80 లక్షల నుంచి రూ.1.2 కోట్ల వరకు పలుకుతోంది.

గేటెడ్ కమ్యూనిటీల్లో గజం స్థలం ధర బాలసముద్రం, హంటర్ రోడ్ వంటి ప్రాంతాల్లో రూ.1 లక్ష నుంచి రూ.2 లక్షల వరకు చేరుకుంది. సుమారు 500 యూనిట్ల కంటే ఎక్కువ ఉన్న భారీ గేటెడ్ కమ్యూనిటీలు ఇక్కడ వెలుస్తుండటం విశేషం. క్రెడాయ్ వరంగల్ విభాగం తెలిపిన వివరాల ప్రకారం.. ఈ డిమాండ్‌లో (మిగతా 2లో...)



- మాతాశిశు సంరక్షణలో తెలంగాణ దేశంలోనే అగ్రగామి
- జాతీయ సగటును మించిన రాష్ట్రం
- ప్రసవ మరణాలకు బ్రేక్..
- వైద్యరంగం బలోపేతంతోనే విజయాలు

## అద్భుత ఫలితాలు

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం వైద్యరంగం బలోపేతానికి ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇప్పటికే ఉన్న ఆసుపత్రులను అప్‌గ్రేడ్ చేయటంతో పాటు కొత్తగా ఆసుపత్రులను నిర్మిస్తోంది. ఇక సర్కార్ దవాఖానాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తోంది. దీంతో ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలు పేదలకు అందుతున్నాయి. ముఖ్యంగా మాతాశిశు సంరక్షణలో జాతీయ సగటును మించిన అద్భుత ఫలితాలను సాధిస్తోంది. ఇటీవల విడుదలైన 'తెలంగాణ సామాజిక ఆర్థిక సర్వే 2026' నివేదిక ప్రకారం.. ప్రసవ మరణాల నియంత్రణ, శిశు మరణాల తగ్గింపు, సంస్థాగత ప్రసవాల్లో రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. మాతాశిశు మరణాలను తగ్గించడమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న వినూత్న పథకాలు, మౌలిక సదుపాయాల కల్పన ఈ విజయానికి ప్రధాన కారణమని నివేదిక వెల్లడించింది.

రాష్ట్రంలో మాతృ మరణాల నిష్పత్తి గణనీయంగా తగ్గింది. దేశవ్యాప్తంగా ప్రతి లక్ష జననాలకు 88 మాతృ మరణాలు సంభవిస్తుండగా.. తెలంగాణలో ఇది కేవలం 43 మాత్రమే ఉండటం గమనార్హం. అదేవిధంగా.. శిశు మరణాల రేటు జాతీయ సగటు 25తో పోలిస్తే రాష్ట్రంలో 18కి పడిపోయింది. ఐదేళ్లలోపు పిల్లల మరణాల రేటు జాతీయంగా 29 ఉండగా.. మన రాష్ట్రంలో 22గా నమోదైంది. అలాగే నవజాత శిశు మరణాల రేటు దేశంలో 19 ఉంటే తెలంగాణలో 14కు తగ్గింది.

తెలంగాణలో ఆసుపత్రుల్లో జరిగే ప్రసవాలు దాదాపు వంద శాతం (99.9%)కి చేరుకోవడం ఒక మైలురాయి. జాతీయ సగటు 88.6%తో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. గర్భిణిలకు ముందస్తు రిజిస్ట్రేషన్, క్రమం తప్పకుండా నిర్వహించే వైద్య పరీక్షలు ఈ మార్పుకు (మిగతా 2లో)

- టీటీడీ కీలక నిర్ణయం
- సొంత నిధులు, దాతల విరాళాలతో నిర్మాణాలు!

## ఇక దేశవ్యాప్తంగా శ్రీవారి ఆలయాలు..

పీపుల్స్‌డైరీ-తిరుపతి : తిరుమల శ్రీ వెంకటేశ్వరుడి వైభవాన్ని ప్రాశస్త్యాన్ని చాటిచెబుతున్న టీటీడీ మరో కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా ఉన్న నగరాలు, రాజధానుల్లో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయాల నిర్మాణం చేపట్టాలని సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేయడంతో టీటీడీ పాలక మండలి చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా గత ధర్మకర్తల మండలి సమావేశంలో శ్రీవారి ఆలయాల నిర్మాణాల ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు నిధులు కేటాయించడంతోపాటు పనులను వేగవంతం చేసే ప్రణాళికకు కసరత్తు ప్రారంభించింది. తమిళనాడులోని ప్రముఖ రియల్టర్ సంస్థ కోయంబత్తూరులో ఆలయ నిర్మాణానికి 19.62 ఎకరాల భూమిని విరాళంగా ఇచ్చేందుకు ముందు కొచ్చింది. ఈ ప్రతిపాదనను టీటీడీ మండలి ఆమోదించింది. త్వరలోనే ఆ భూమిని టిటిడి రిజిస్ట్రేషన్ చేసుకుని ఆలయాన్ని నిర్మించబోతోంది.



ఇక అస్సాంలోని కామరూప్ జిల్లా పన్ బారీ మౌజీ, అమెరిగోగ్ గ్రామంలో శ్రీవారి ఆలయ నిర్మాణం కోసం 10.32 ఎకరాలను రూ. 28,09,800లకు అక్కడి ప్రభుత్వం టీటీడీకి విక్రయించింది. టీటీడీ సొంత నిధులు, లేదంటే (మిగతా 2లో...)

## జనగణనకు వేళాయే..

- రేపటి నుంచి తొలిదశ ప్రారంభం..
- ఈసారి సహజీవన జంటలకూ కుటుంబ హోదా
- పూర్తిస్థాయి డిజిటల్ పద్ధతిలో గణన

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : దాదాపు 15 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ.. దేశవ్యాప్తంగా 16వ జనాభా గణనకు కేంద్ర ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచే ఈ భారీ ప్రక్రియ ప్రారంభం కానుండగా.. మారుతున్న సామాజిక మార్పులకు అనుగుణంగా కేంద్రం షాకింగ్ నిర్ణయాలు తీసుకుంది. ఈసారి డిజిటల్ పద్ధతిలో సాగే ఈ గణనలో.. తొలిసారిగా సహజీవన జంటలకు కూడా (మిగతా 2లో...)



## వేసవి గడిచేదెలా..?



- రాజధానికి తాగునీటి కష్టాలు తప్పవా...?
- హైదరాబాద్‌లో అడుగంటిన భూగర్భ జలాలు..
- నీటి ట్యాంకర్లకు పెరిగిన గిరాకీ
- ఐటీ కారిడార్‌లో నీటి కటకట

పీపుల్స్‌డైరీ-హైదరాబాద్ : హైదరాబాద్‌లో భూగర్భ జలాలు తగ్గడంతో నీటి ట్యాంకర్ల డిమాండ్ భారీగా పెరిగింది. మార్చిలోనే రోజువారీ ట్యాంకర్ల బుకింగ్స్ 8500 మార్కును చేరగా.. ఏప్రిల్ నాటికి ఇది 10 వేలకు చేరుతుందని జలమండలి అంచనా వేస్తోంది. గచ్చిబౌలి, కొండాపూర్, మాదాపూర్ వంటి ఐటీ ప్రాంతాల్లో బోర్లు ఎండిపోవడంతో ప్రైవేట్ ట్యాంకర్ల ధరలు పెరిగాయి. జలమండలి 1100 ట్యాంకర్లతో సరఫరాను ముమ్మరం చేసినప్పటికీ.. పెరుగుతున్న ఎండల దృష్ట్యా నీటి ఎద్దడి మరింత పెరిగేలా కనిపిస్తోంది.

సమ్మర్ వచ్చిందంటే చాలు హైదరాబాద్ నగరంలో నీటి ఎద్దడి మదలవుతుంది. ఇది ప్రతి ఏడాది ఉండే తంతే. అయితే ఈసారి కాస్త ముందుగానే నగర ప్రజలకు నీటి కష్టాలు మట్నదలయ్యాయి. నగరంలో వేసవి వేడి సెగలు మొదలవకముందే మంచినీళ్ల కష్టాలు ముదిరిపోయాయి. వాతావరణ మార్పులు, అడుగంటిపోతున్న భూగర్భ జలాల కారణంగా నగరవాసులు చుక్క నీటి కోసం ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత నెల రోజుల్లోనే నీటి ట్యాంకర్ల డిమాండ్ అనూహ్యంగా (మిగతా 2లో...)

పీపుల్స్‌డైరీ
కరీంనగర్
మంగళవారం, 31 మార్చి 2026
సంపుటి : 18, సంచిక : 37


# అగ్రరాజ్యం భారీ మూల్యం...

(మొదటి పేజీ తరువాయి)

గుర్తింపు పొందింది. AWACSలో అత్యాధునిక రాడార్ వ్యవస్థ.. ప్రత్యర్థుల యుద్ధ విమానాలు, క్షిపణుల కదలికలను 250 మైళ్ల దూరం నుంచే పసిగట్టగలదు. ప్రిన్స్ సుల్తాన్ స్థావరంపై శుక్రవారం ఆరు బాలిస్టిక్ క్షిపణులు, 29 డ్రోన్లతో ఇరాన్ జరిపిన దాడిలో పలు ఇతర ఫైటర్ జెట్లు, గాల్లో ఇంధనం నింపే విమానాలు ధ్వంసమయ్యాయి. కానీ, వాటితో పోలిస్తే ఈ అత్యాధునిక 'E-3 సెంట్రీ'ని కోల్పోవడం అమెరికాకు భారీ నష్టమే. ఎందుకంటే ఇది సాధారణ విమానం కాదు. బోయింగ్-707 మోడల్‌ను గగనతల కమాండ్ సెంటర్‌లా అభివృద్ధి చేశారు.

ఇది శత్రుదేశాల డ్రోన్లు, క్షిపణులు, ఫైటర్ జెట్లు, ట్యాంకర్ల కదలికలను వందల కిలోమీటర్ల దూరం నుంచే నిశితంగా గమనిస్తుంది. ఇందులోని రాడార్ డిస్క్ సుదూరంలోని ప్రత్యర్థుల విమానాలను పసిగట్టగలదు. గగనతలంలోని ఇతర యుద్ధ విమానాలకు మార్గనిర్దేశం చేస్తుంది. యుద్ధ సమయంలో మొత్తం ఆపరేషన్‌ను నియంత్రించే గాల్లోనే కమాండ్ కంట్రోల్ సెంటర్‌గా సేవలు అందించగలడం దీని మరో ప్రత్యేకత. 'బోయింగ్ ఇు-3 సెంట్రీ' విమానాలు కేవలం అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, సౌదీ అరేబియా, ఫ్రాన్స్‌ల వద్ద మాత్రమే ఉన్నాయి.

# వేసవి గడిచేదెలా..

(మొదటి పేజీ తరువాయి)

పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఫిబ్రవరి చివరలో రోజుకు సగటున 5 వేల ట్యాంకర్ల కంటే తక్కువ డిమాండ్ ఉండగా.. మార్చి నెలాఖరు నాటికి ఆ సంఖ్య 8,500కు చేరుకుంది. ఏప్రిల్ నాటికి ఈ డిమాండ్ రోజుకు 10 వేల ట్యాంకర్లకు చేరుకోవచ్చని జలమండలి అంచనా వేస్తోంది.

ముఖ్యంగా హైదరాబాద్ నగరం పశ్చిమ భాగంలోని ఐటీ కారిడార్‌లో పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. కొండాపూర్, గచ్చిబౌలి, మాదాపూర్, కూకట్‌పల్లి, నిజాంపేట వంటి ప్రాంతాలతో పాటు ఉప్పల్, మల్కాజిగిరి, అమీర్‌పేట ఏరియాల్లో 50 శాతానికి పైగా బోర్లు అడుగంటిపోయాయి. పెద్ద పెద్ద అపార్ట్‌మెంట్‌లు, విల్లాలు ఇప్పుడు పూర్తిగా ట్యాంకర్ల మీదే ఆధారపడుతున్నాయి. హాస్టళ్లు, వాణిజ్య సముదాయాల్లో నీటి వినియోగం ఎక్కువగా ఉండటంతో నిత్యం బోర్లపైనే ఆధారపడే వీరంతా ఇప్పుడు నీటి కోసం అల్లాడుతున్నారు. జలమండలి నిబంధనల ప్రకారం 24 గంటలకు ఒకసారి మాత్రమే ట్యాంకర్ బుక్ చేసుకునే అవకాశం ఉండటంతో.. ప్రజలు ప్రైవేట్ ట్యాంకర్ల వైపు మొగ్గు చూపుతున్నారు.

డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ట్యాంకర్ల నిర్వాహకులు ధరలను భారీగా పెంచేశారు. గతం కంటే ఒక్కో ట్యాంకర్‌పై రూ. 200 నుండి రూ. 500 వరకు అదనంగా వసూలు చేస్తున్నారు. దూరం, అవసరాన్ని బట్టి రేట్లను ఇష్టానుసారంగా నిర్ణయిస్తున్నారు. ప్రస్తుతం నగరవ్యాప్తంగా జలమండలికి చెందిన 1,100 ట్యాంకర్లు 140 ఫిల్లింగ్ పాయింట్ల ద్వారా నిరంతరాయంగా నీటిని సరఫరా చేస్తున్నప్పటికీ, పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకోవడం సవాలుగా మారింది. ఏప్రిల్, మే నెలల్లో ఈ కష్టాలు మరింత తీవ్రమయ్యే అవకాశం ఉండటంతో ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# 'రియల్' హవా...

(మొదటి పేజీ తరువాయి)

అత్యధికంగా 30 శాతం ఐటీ ఉద్యోగులు, 20 శాతం ఎన్ఆర్ఐల వాటా ఉంది. మిగిలిన వారు స్థానిక వ్యాపారవేత్తలు, తమ జీవన ప్రమాణాలను మెరుగుపరుచుకోవాలనుకునే మధ్యతరగతి ప్రజలు. హైదరాబాద్‌లో పనిచేస్తున్న వరంగల్ వాసులు తమ స్వస్థలాల్లో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. అయితే ధరలు సామాన్యుల బడ్జెట్‌ను దాటిపోతుండటం కొంత ఆందోళన కలిగించే అంశం.

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న మౌలిక సదుపాయాల కల్పన, కనెక్టివిటీ పెంపు వల్ల వృద్ధి వికేంద్రీకరణ జరుగుతోంది. వరంగల్‌తో పాటు కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్‌లలోనూ ప్లాట్లు, అపార్ట్‌మెంట్ ప్రాజెక్టులు వేగంగా విస్తరిస్తున్నాయి. కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ హోదా, హైదరాబాద్ హైవేకు ఆనుకుని ఉండటంతో ఇక్కడ చదరపు అడుగు ధర రూ.4 వేల నుంచి రూ.4,500 వరకు ఉంది. మంచిర్యాల, సిద్దిపేట, కామారెడ్డి, భువనగిరి వంటి పట్టణాల్లో కూడా మధ్యతరగతి ప్రజల అవసరాలకు తగ్గట్టుగా కొత్తగా వెంచర్లు వెలుస్తున్నాయి. ఒకప్పుడు కేవలం భూముల విక్రయానికే పరిమితమైన జిల్లాల రియల్ ఎస్టేట్ ఇప్పుడు విల్లా ప్రాజెక్టులు, హై-రైజ్ అపార్ట్‌మెంట్ల స్థాయికి చేరింది. రాష్ట్రవ్యాప్తంగా సాగుతున్న ఈ వృద్ధి.. కేవలం హైదరాబాద్‌పై భారాన్ని తగ్గించడమే కాకుండా స్థానికంగా ఉపాధి అవకాశాలను కూడా మెరుగుపరుస్తోందని రియల్ ఎస్టేట్ నిపుణులు చెబుతున్నారు.

# ఇక దేశవ్యాప్తంగా శ్రీవారి ఆలయాలు..

(మొదటి పేజీ తరువాయి)

దాతల విరాళాలతో ఆలయాన్ని నిర్మించాలనుకుంటోంది.

ఇక నవీ ముంబయిలోని ఉల్వేలో దాదాపు 10 ఎకరాల్లో రేమండ్ గ్రూప్ చైర్మన్ గౌతమ్ సింఘానియా రూ.100 కోట్ల విరాళంతో శ్రీవారి ఆలయాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే 80 శాతానికి పైగా పనులు పూర్తి కాగా జూన్ లో ఆలయాన్ని ప్రారంభించేందుకు ప్రయత్నిస్తున్నారు. అక్కడి ఆలయంలో నెలకొల్పే మూలమూర్తులకు 3 కిలోల బంగారంతో కవచాలను తయారు చేసేందుకు టీటీడీ ఆమోదించింది.

ఇక కర్ణాటకలోని బెలగావిలో బెలగావిరెడ్డి సంఘం ఆలయ నిర్మాణానికి ముందుకొచ్చింది. బెలగావి జిల్లా కోలికొప్ప గ్రామంలో 7 ఎకరాలు ఇచ్చేందుకు అంగీకరించింది. ఆ భూమిని తన పేరున టీటీడీ రిజిస్ట్రేషన్ చేసుకొని శ్రీవాణి నిధులతో శ్రీవారి ఆలయాన్ని నిర్మించనుంది.

అన్ని రాష్ట్రాల సీఎంలకు టీటీడీ లేఖలు..

మరోవైపు అన్ని రాష్ట్రాలకు శ్రీవారి ఆలయ నిర్మాణాల కోసం స్థలాలు కేటాయించాలని టీటీడీ లేఖలు రాసింది. ఆ



రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి ఉచితంగా స్థలం కేటాయించాలని కోరింది. ఆయా రాష్ట్రాల సీఎంలు సానుకూలంగా స్పందించి భూములు ఇచ్చేందుకు ముందుకు రాగా సంబంధించిన ప్రతిపాదనలను టీటీడీ బోర్డు సైతం ఆమోదించింది. ఇక ఇప్పటికే టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు బీహార్ ప్రభుత్వానికి రాసిన లేఖతో అక్కడి ప్రభుత్వం స్పందించింది.

ఆలయ నిర్మాణానికి నామ మాత్రపు లీజుతో భూమిని ఇవ్వడానికి అంగీకరించింది. పాట్నా జిల్లా మౌజా మోకమా ఖాస్, మోకమా నగరంలో 10.11 ఎకరాల భూమిని 99 సంవత్సరాలకు రూపాయి లీజుతో ఇచ్చేందుకు అంగీకరించింది. త్వరలోనే టిటిడి తిరుపతి ఎస్టేట్ విభాగం అధికారికంగా బిహార్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోనుంది.

# ఘనంగా అంతర్జాతీయ ఇడ్లీ దినోత్సవం



**వరంగల్, మార్చి 30 (పీపుల్స్‌డైరీ) :** వరంగల్‌లోని డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఇడ్లీ దినోత్సవాన్ని రామన్నపేటలోని గాంధీ హోటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా గత 50 సంవత్సరాల ఇడ్లీ కొట్టు పెట్టి 8మందికి జీవన ఉపాధి కల్పిస్తూన్న ప్రసిద్ధి గాంచిన గాంధీ హోటల్ నిర్వాహకులైన గాంధీని, సహాయకుడు సతీష్‌ను ఘనంగా శాలువలతో, బొకేలతో సన్మానించారు. మనం టిఫిన్ చేయడానికి తినే ఇడ్లీ పుట్టుక వెనుక ఒక ఆసక్తికరమైన కథ ఉంది. కోయంబత్తూరు కు చెందిన ఇనియాన్ అనే ఒక వ్యక్తి 1,328 రకాల ఇడ్లీలను తయారు చేసి ఒక 44 కిలోల పెద్ద ఇడ్లీ ని తయారుచేసి ఇడ్లీ పై తనకున్న ఇష్టాన్ని, మక్కువను చాటి చెప్పాడని రాజేంద్రప్రసాద్ ఈసందర్భంగా తెలిపారు. సందర్భంగానే ప్రపంచం మొత్తం యావత్తు ఇడ్లీ దినోత్సవం జరుపుకుంటుంన్నారు. ముఖ్యంగా చెప్పాలంటే ఇది ఫైబర్ ఆహారంగా భావించవచ్చు. తేలికగా జీర్ణమైన ఆహారము అలాగే ఏ విధమైన జబ్బులు నైనా ఈ ఆహారం మనం తీసుకోవడానికి ఏ విధమైన ఇబ్బంది ఉండదన్నారు. ఈ సందర్భంగా హోటల్ నిర్వాహకుడైన గాంధీ మాట్లాడుతూ 50 సంవత్సరాల నుండి 10 పైసలతో మొదలుపెట్టి ఈరోజు 8 మంది జీవ నోపాది కల్పిస్తూ కష్ట నష్టాలకు జీవనం సాగిస్తూ కొంతమంది కి కల్పిస్తున్నాననాన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ శ్రవణ్, మెంబర్స్ నల్ల సత్యనారాయణ, రామ శ్రీనివాస్, పడిశాల రాజు మరియు పని చేసేవారు సంధ్య,శాంతి, యశోద ,లావణ్య ,మాధవి, సుగుణ ,పద్మ ,స్వప్న పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయి)

# జన గణనకు వేళాయె

అధికారికంగా కుటుంబ హోదా కల్పించనున్నట్లు స్పష్టం చేసింది. కేవలం అధికారులే కాకుండా పౌరులు కూడా తమ వివరాలను తామే స్వయంగా నమోదు చేసుకునే వెసులుబాటును కూడా కల్పించింది.

రెండు దశల్లో జనగణన ప్రక్రియ..

ఈసారి జనగణనను పూర్తి స్థాయిలో డిజిటల్ పద్ధతిలో.. అదికూడా రెండు దశల్లో నిర్వహించనున్నారు. తొలి దశ ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రారంభం కానుండగా.. ఈ దశలో గృహ గణన చేపడతారు. అధికారులు మొబైల్ యాప్‌తో ప్రతి ఇంటికీ వెళ్లి నివాస వివరాలను సేకరిస్తారు. ఈ దశలోనే అసలైన జనాభా లెక్కల సేకరణ జరుగుతుంది. ముఖ్యంగా వ్యక్తుల సంఖ్య, వయస్సు, విద్య వంటి వివరాలను ఈ సందర్భంగానే నమోదు చేస్తారు. అయితే ఈసారి ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే వెసులుబాటును కూడా కేంద్రం కల్పించింది. తద్వారా పౌరులు తమ సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నేరుగా పోర్టల్ ద్వారా సమర్పించవచ్చు.

ప్రశ్నావళిలో ఏమేమున్నాయంటే..?

జనగణన కోసం మొత్తం 33 అంశాలతో కూడిన ప్రత్యేక ప్రశ్నావళిని రూపొందించారు. ఇందులో ప్రధానంగా ఇంటి యజమాని పేరు, కులం, కమ్యూనిటీ, కుటుంబ సభ్యుల సంఖ్యకు సంబంధించిన ప్రశ్నలు ఉంటాయి. అలాగే తాగునీటి వనరులు, మరుగుదొడ్ల వినియోగం, వంటగది సౌకర్యాలు, వంటకు వాడే ఇంధనం, ఇంటర్నెట్, ఫోన్లు, వాహనాలు (సైకిల్ నుంచి కారు వరకు), రేడియో, టీవీ వంటి గృహోపకరణాల గురించి కూడా ఆరా తీస్తారు. అంతేకాకుండా తృణధాన్యాల వినియోగంపై కూడా ఈసారి ప్రశ్నించనున్నారు.

15 ఏళ్ల తర్వాత గణన

సాధారణంగా ప్రతి పదేళ్లకు ఒకసారి జరగాల్సిన జనగణన.. చివరిసారిగా 2011లో జరిగింది. 2021లో జరగాల్సిన ప్రక్రియ కొవిడ్-19 మహమ్మారి కారణంగా వాయిదా పడుతూ వచ్చింది. కానీ ఎట్టకేలకు దేశ జనాభా స్థితిగతులపై స్పష్టమైన లెక్కలు తేలనున్నాయి. దేశ భవిష్యత్తు ప్రణాళికలు, సంక్షేమ పథకాల రూపకల్పనకు ఈ గణాంకాలు అత్యంత కీలకం కానున్నాయి.

# విద్యుత్ సరఫరా అస్తవ్యస్తం

- గంటకో కోత... వేసవి వేళ ప్రజలకు నరకం
- గణపురం మండలంలో అనధికారిక కరెంటు కోతలు
- ప్రతి గంటకు 20 నుంచి 30 నిమిషాల విద్యుత్ నిలిపివేత
- '24 గంటల కరెంట్' మాటల్లోనే మిగిలిందా?
- అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న ప్రజలు
- వేడిలో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు

పీపుల్స్ డైరీ, గణపురం : మండలంలో విద్యుత్ సరఫరా పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. గత రెండు రోజులుగా ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా అనధికారికంగా కరెంటు కోతలు విధించడం ప్రజలకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. ప్రతి గంటకు 20 నుండి 30 నిమిషాల పాటు కరెంట్ నిలిపివేయడం సాధారణమైపోయింది. దీంతో "ఎప్పుడు కరెంట్ ఉంటుంది, ఎప్పుడు పోతుంది?" అనే అనిశ్చితి గ్రామాల్లో నెలకొంది. వేసవి తీవ్రత రోజురోజుకీ పెరుగుతున్న వేళ ఈ కరెంటు కోతలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇళ్లలో ఫ్యాన్లు, కూలర్లు పనిచేయకపోవడంతో చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు.



రాత్రి వేళల్లో కూడా తరచూ విద్యుత్ నిలిపివేయడం వల్ల నిద్రలేమితో ప్రజలు అలమటిస్తున్నారు. చిన్న వ్యాపారులు, దుకాణదారులు కూడా విద్యుత్ అంతరాయాల కారణంగా నష్టాలను చవిచూస్తున్నారు. "24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా అందిస్తున్నాం" అంటూ అధికారులు గొప్పలు చెప్పుకుంటున్నప్పటికీ, వాస్తవ పరిస్థితి మాత్రం భిన్నంగా ఉందని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి షెడ్యూల్ లేకుండా జరుగుతున్న ఈ కోతలు అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అనధికారిక కరెంటు కోతలను వెంటనే నిలిపివేసి, స్థిరమైన విద్యుత్ సరఫరా కల్పించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్‌లో వార్షికోత్సవ వేడుకలు

వరంగల్, మార్చి 30 (పీపుల్స్‌డైరీ) : కరీమాబాద్ ప్రాంతంలోని న్యూ కౌటిల్యాస్ సెయింట్ ఆమెన్ హైస్కూల్‌లో పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఉర్సు గుట్ట నాని గార్డెన్స్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ డీఈవో బి రంగయ్య నాయుడు హాజరయ్యారు. కౌటిల్య వ్యవస్థాపక అధ్యక్షులు కోడం సురేందర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు కోడం సబిత స్వాగతం తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ కోడం శ్రీధర్,కోడం సురేందర్ మాట్లాడుతూ గత 36 సంవత్సరాల క్రితం ఈ పాఠశాల కరీమాబాద్ పాతబస్తీలో ఏర్పాటు చేయబడి అంచెలంచలుగా ఎదుగుతూ స్థానిక ప్రతినిధులు ముఖ్యుల చేత మన్ననలు పొందుతూ జిల్లా,రాష్ట్ర,జాతీయ అంతర్జాతీయ స్థాయిలలో పలు అంశాలలో పాఠశాల పేరు ప్రతిష్టలను విద్యార్థులు నిలబెడుతున్నారని అందుకు సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. గౌరవ అతిధులుగా రాష్ట్ర ట్రస్మా జనరల్ సెక్రెటరీ వెంకటేశ్వరరావు, హదుప్సా జిల్లా అధ్యక్షులు టీ బుచ్చిబాబు ప్రత్యేక అతిథులుగా 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి వదుప్సా గౌరవాధ్యక్షులు ఏ సాంబమూర్తి వదుప్సా ప్రధాన కార్యదర్శి బిల్లా రవి,వదుప్సా కోశాధికారి టీ జ్ఞానేశ్వర్ సింగ్,నాగార్జున స్కూల్స్ అధినేత వెంకటేశ్వర్లు,గిజుబాయి పబ్లికేషన్ డైరెక్టర్ జి మహేందర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణాయుతంగా విద్యనభ్యసించినప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుతారని కష్టంతో కాకుండా ఇష్టంతో చదవాలన్నారు. అనంతరం డిఇఓ చేతుల మీదుగా తమ పాఠశాలలో వివిధ రంగాలలో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను సన్మానించారు. విద్యార్థిని విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.





# రజక స్మశాన వాటికలో శివుని విగ్రహావిష్కరణ

**విగ్రహ దాత నల్ల తీగల రవి మాధవి దంపతులు**

వరంగల్ మార్చి 30 (పీపుల్స్ డైరీ) : వరంగల్ నగరంలోని 42వ డివిజన్లోని రంగశాయిపేటలో గల రజక స్మశాన వాటికలో సోమవారం శివుని విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ విగ్రహ దాతలుగా నల్ల తీగల మాధవి రవి దంపతులు, నల్ల తీగల విజయ వెంకన్న బంధుమిత్రులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందనా పూర్ణచందర్, మునుకుంట్ల ఐలయ్య, చేరాలు, పెద్ద రాములు, చిన్న రాములు, నల్ల తీగల వెంకన్న, షేర్ల అనిల్ కుమార్, ఆర్ వై ఎఫ్ సభ్యులు నవీన్ మల్లేశం, వేణు, ఆగయ్య, శ్రీను, ప్రవీణ్, సతీష్, అశోక్ దిలీప్ శ్యాము మండల నరసింహ రాములు పాలకుర్తి మధు విజయ్ కేశవ్ విక్రమ్ విజయనంద్ హరీష్ ఐలయ్య మహిళలు స్థానికులు రజక కుల సంఘ పెద్దలు నాయకులు స్థానికులు నల్ల తీగల రవిని అభినందించారు



# సీతారాముల బ్రహ్మోత్సవాలు ఐదవ రోజు బలిహరణ

**వరంగల్ మార్ 30 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో వెలసిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరుగుతున్న తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం 5వ రోజు బలిహరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఉదయం జరిగిన నిత్యార్చనలు, హౌమాలు, వీధి ఉత్సవం అనంతరం పాంచరాత్ర ఆగమ శాస్త్రోక్తంగా బలిహరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంద్రాదుల నుంచి అష్టదిక్పాలకుల వరకు తృప్తిచెందేలా మంత్రోచ్చారణ, గద్యపాఠనం, రాగ తాళాల నాదం నడుమ ఆయా దిశలలో ఉండే దేవతలకు బలులు సమర్పించారు. కార్యక్రమంలో దేవాలయ స్థలదాతలు వద్దిరాజు శ్యాంసుందరరావు, ఫౌండ్రీ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకట రామ నరసింహ శాస్త్రి, ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల శ్రీధర్ ఆచార్యులు, ఈవో వెంకట్రావు, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, ఆలయ ట్రస్ట్ చైర్మన్ పులిగిల్ల వెంకట రామ నరసింహ శాస్త్రి ఆలయ ధర్మకర్తలు ఆవు నూరి కుమార్ వద్దిరాజు శ్రీనివాసరావు విలాసాగరం శ్రీను వాసు చిన్న సోమ అనిల్ బొల్లెపల్లి సరిత ఆలయ ప్రధాన అర్చకులు తిరుమల శ్రీధర్ ఆచార్యులు బోలు గొడ్డు అనిల్ పాలకుర్తి సుమన్ వడ్డే శిరీష్ కుమార్ కురుమ కరసేవకులు వడ్ల కమ్మరి మంగలి ఆలయ నిత్యసేవకురాలు కోడిపాక రమాదేవి చిదురాల సుజాత శ్రీరామ భజన మండలి సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ పవిత్ర కార్యక్రమాన్ని దర్శించుకున్నారు.



(మొదటి పేజీ తరువాయి)

# అద్భుత ఫలితాలు...

దోహదపడ్డాయని అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలోని 95 శాతం గర్భధారణలను మొదటి మూడు నెలల్లోనే రిజిస్టర్ చేయడం, కనీసం 90 శాతం మంది గర్భిణిలకు నాలుగు కంటే ఎక్కువ సార్లు వైద్య పరీక్షలు నిర్వహించడం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోంది. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిన 'ఆరోగ్య మహిళ' కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 372 కేంద్రాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మపోషకాల లోపం, ఇతర ఆరోగ్య సమస్యలపై పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు సుమారు 28.3 లక్షల మంది మహిళలకు ఈ పథకం కింద స్క్రీనింగ్ నిర్వహించినట్లు నివేదిక వెల్లడించింది. రక్తహీనత, పోషకాహార లోపాన్ని నివారించేందుకు గర్భిణీలకు ప్రత్యేక పోషకాహార కిట్‌లు, నిరంతర పర్యవేక్షణ అందిస్తున్నారు.

అధిక రిస్క్ ఉన్న గర్భధారణలను గుర్తించడంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. ఇందుకోసం 69 ప్రభుత్వ ఆసుపత్రుల్లో 234 టిఫా స్కాన్ యంత్రాలను ఏర్పాటు చేశారు. ఏప్రిల్ నుంచి డిసెంబర్ 2025 మధ్య కాలంలోనే దాదాపు 60 వేల మంది గర్భిణీలు ఈ ఉచిత స్కానింగ్ సేవలను వినియోగించుకున్నారు. దీనివల్ల గర్భస్థ శిశువుల్లో వచ్చే లోపాలను ముందే గుర్తించి తగిన చర్యలు తీసుకోవడం సాధ్యమవుతోంది. శారీరక ఆరోగ్యంతో పాటు, గర్భిణీలు మరియు ప్రసవానంతర తల్లుల మానసిక ఆరోగ్యంపై కూడా ప్రభుత్వం దృష్టి సారించింది.



పీపుల్స్ డైరీ

కరీంనగర్

మంగళవారం, 30 మార్చ్ 2026

సంపుటి : 18, సంచిక : 37




# సింగరేణి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీపై సంచలన ఆరోపణలు

- అర్హులకు దక్కని ఇళ్ల- అధికార పార్టీ కార్యకర్తలకే కేటాయింపులా..?
- సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి నాయకులు తేజ్య నాయక్, ధారావత్ సక్రు ఆగ్రహం -- నిరసనలకు హెచ్చరిక.



**సింగరేణి (కారేపల్లి) మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పంపిణి కార్యక్రమం తీవ్ర వివాదాలకు దారితీస్తోంది. పేదలకు సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం అమలు విషయంలో గ్రామస్థాయి లో పారదర్శకత లేకపోవడం, నిజమైన అర్హులను పక్కన పెట్టి రాజకీయ అనుకూలతల ఆధారంగా ఇళ్లు కేటాయిస్తున్నారనే ఆరోపణలు మండల వ్యాప్తంగా వినిపిస్తున్నాయి.గ్రామాల్లో ఇల్లు లేని పేదలు, కూలీలు, బడుగు బలహీన వర్గాల కుటుంబాలు ఎన్నో ఆశలతో ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ, జాబితాల్లో మాత్రం వారి పేర్లు కనిపించడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారదర్శకంగా జరగాల్సిన ఇళ్ల పంపిణి ప్రక్రియలో అసలైన అర్హులైన కుటుంబాలు పక్కన పడిపోతుండగా, అధికార పార్టీ కార్యకర్తలకు మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ ఇళ్లను కేటాయిస్తున్నారనే లోగొట్టు మాట వినిపిస్తోంది. గ్రామ పంచాయతీ స్థాయిలో రూపొంది ంచాల్సిన అర్హుల జాబితాల్లో కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీల ద్వారా అర్హులను గుర్తించి పారదర్శకంగా ఇళ్లను పంపిణి చేయాలని స్పష్టంగా సూచించినప్పటికీ, కింది స్థాయి లో మాత్రం ఆ నిబంధనలు పూర్తిగా పక్కన పెట్టి కొందరి ప్రభావంతో జాబితాలు తయారు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొన్నిచోట్ల కమిటీ సమావేశాలు సక్రమంగా నిర్వహించకుండానే నిర్ణయాలు తీసుకుంటున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.ఈ నేపథ్యంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసి నాయకులు గుగులోత్ తేజ్య నాయక్, దారవత్ సక్రు తీవ్రంగా స్పందించారు. సింగరేణి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణి పూర్తిగా అవకతవకలకు గురైందని వారు ఆరోపించారు. పేదల సంక్షేమం కోసం రూపొందించిన పథకాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం చాలా దురదృష్టకరమని వారు విమర్శించారు.నిజంగా ఇల్లు లేని పేదలకు ఇళ్లు ఇవ్వాల్సిన చోట అధికార పార్టీకి అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే ప్రాధాన్యత ఇవ్వడం పేదలకు ఘోర అన్యాయం జరుగుతుందని మండి పడ్డారు. గ్రామాల్లో గుడిసెల్లో, అద్దె ఇళ్లలో నివసిస్తున్న పేద కుటుంబాలు ఉన్నప్పటికీ వారి పరిస్థితిని పట్టించుకోకుండా జాబితాలు తయారు చేయడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని కలిగిస్తోందని తెలిపారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు వెంటనే కేటాయించాలని. అధికారులను డిమాండ్ చేశారు. అర్హులకు న్యాయం జరగకపోతే ప్రజలతో కలిసి సింగరేణి ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.అయినప్పటికీ అధికారులు సమస్యను పట్టించుకోకపోతే పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తూ ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడించడానికి కూడా పిలుపునిస్తామని స్పష్టం చేశారు. పేదల హక్కుల కోసం ప్రజలతో కలిసి ఉద్యమం చేపట్టడానికి వెనుకాడబోమని నాయకులు హెచ్చరించారు. సింగరేణి మండలంలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణి పూర్తిగా పారదర్శకంగా జరగాలని, నిజమైన అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ప్రజా ఆందోళనలు మరింత ఉధృతం అయ్యే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# సీతారామ ప్రాజెక్టు పనుల వద్ద రైతు సంఘంనాయకులు

- సీతారామ ప్రాజెక్టు పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి కనపర్చాలి.
- అండర్ టన్నెల్ పనులు ప్రారంభించాలి.
- ప్రాజెక్టు పూర్తికి ముగ్గురు మంత్రులు బాధ్యత తీసుకోవాలి.
- సీతారామ ప్రాజెక్టు పనులను పరిశీలించిన రైతు సంఘం



**సింగరేణి(కారేపల్లి) మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టుకు పూర్తికి ప్రభుత్వం చిత్తశుద్ధితో నిధులు కేటాయించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు అన్నారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి చీమలపాడు వద్ద అండర్ టన్నెల్ నిర్మాణం చేసే గుట్టల ప్రాంతాన్ని ఆదివారం తెలంగాణ రైతు సంఘ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ గోదావరి జలాలు ఉమ్మడి ఖమ్మం జిల్లా కు అందాలని మాజీ పార్లమెంట్ సభ్యులు తమ్మినేని వీరభద్రం 100 రోజుల మహాప్రస్థానం గోదావరి జలాల సాధన పాదయాత్రతో దుమ్ముగూడెం ప్రాజెక్టు వెలుగులోకి వచ్చిందన్నారు. సీతారామ ప్రాజెక్టు గా పేరుమారిన ఈ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం జిల్లా లో కామేపల్లి, కారేపల్లి, రఘునాధపాలెం, ఖమ్మం రూరల్, తిరుమలాయ-పాలెం, కుసుమంచి మండలాల్లో భూములకు సాగునీరు అందించటంతో పాటు నాగార్జునసాగర్ ఆయకట్టు రెండున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందించనుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం పాపకొల్లు గుట్టల వరకు ప్రధాన కాలువలు పూర్తి అయ్యాయని, ఖమ్మంజిల్లాలో తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు వద్ద పనులు జరిగాయని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ప్రధాన పనులు లో కారేపల్లి మండలం చీమలపాడు, జూలూరుపాడు మండలం పాపకొల్లు గుంటల్లో 2 కిలోమీటర్ల అండర్ టన్నెల్ నిర్మాణం పనులు చేయాల్సి ఉందన్నారు. ప్రభుత్వం మాత్రం దీర్ఘ కాలం పట్టే పనులు ప్రారంభం చేయకుండా కేవలం మట్టి కాలువలు, త్రవ్వకం చేయడం ఆశ్చర్య పరుస్తుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లో 7 లక్షల ఎకరాల భూములకు సాగునీరు అందించే సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయుటకు అవసరమైన నిధులు బడ్జెట్లో కేటాయింపులు చేయకుండా కేవలం రూ.336 కోట్లు మాత్రమే కేటాయించారని, బడ్జెట్ ప్రతిపాదనలు సవరించి కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా లోని ముగ్గురు మంత్రులు సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి జలాల అందించేందుకు భాధ్యత వహించాలన్నారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండెబోయిన నాగేశ్వరరావు లు మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు కాలువల నిర్మాణం కోసం భూ సేకరణ లో నిర్వాసిత రైతులకు వేరు వేరు భూమి ధరలు నిర్ణయించి పరిహారం అందించడం సరికాదన్నారు.భూములు కోల్పోయిన రైతులందరికి ఎకరాకు రూ.25 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు పూర్తి అయ్యే వరకు సేకరించిన భూమిలోని పంట ఫలసాయం రైతులకే చెందాలని దీనిపై మంత్రులు స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి వజ్జా రామారావు,నాయకులు మద్దెల నాగయ్య, ఎర్రిపోతు భద్రయ్య, సూరపాక ధనమ్మ, దారవత్ వినోద్, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ముందస్తు అరెస్టులు సరికాదు

- తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు పున్నం రవి..



**భూపాలపల్లి ( రేగొండ) మార్చి 30 పీపుల్స్ డైరీ :** రేగొండ :తెలంగాణ ఉద్యమకారుల అక్రమ అరెస్టులు సరికాదని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ నాయకులు పున్నం రవి అన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు గత ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమ సంఘాలు నేడు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో రేగొండ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అక్రమ అరెస్ట్ లను కండిస్తూ ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారులకు గత ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండున్నర సంవత్సరాలు పూర్తి అవుతున్నా నేటికీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ తెలంగాణ ఉద్యమకారులు అసెంబ్లీ ముట్టడికి పిలుపునిస్తే, హామీలను అమలు చేసే ప్రక్రియపై నోరు మెదపని రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ ఉద్యమకారులను ముందస్తు అక్రమ అరెస్ట్ లు చేయడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, తక్షణమే చట్ట పరమైన సబ్ కమిటీ వేసి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ ముందస్తు అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు..ముందుస్తూ అరెస్టులో పున్నం రవి, రూపురెడ్డి లింగారెడ్డి, పట్టెం శంకర్, గోగుల అశోక్ రెడ్డి, పత్తి బుచ్చి రెడ్డి, గండి తిరుపతి, వెల్దండి అశోక్, గుర్రాల సుమన్ రెడ్డి, ముదురుకొల్ల సుధాకర్, వారణాసి అజయ్,లు ఉన్నారు..

# గర్భాశయ క్యాన్సర్ నివారణ వ్యాక్సిన్ తీసుకోవాలి

### రేగొండ సర్పంచ్ మౌనిక, డా,, హిమబిందు



**భూపాలపల్లి (రేగొండ )మర్చి 30 పీపుల్స్ డైరీ :** రేగొండ: ప్రాణాంతక గర్భాశయ క్యాన్సర్ నివారణకు 14 సంవత్సరాల వయస్సు ఉన్న బాలికలు తప్పనిసరిగా వ్యాక్సిన్ తీసుకోవాలని సర్పంచ్ మౌనిక,డా, హిమబిందు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మెడికల్ సిబ్బందితో కలిసి హ్యూ మన్ పాపిలోనా వైరస్ (హెచ్‌పీవీ) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షలాది మంది మహిళలు యేటా గర్భాశయ క్యాన్సర్ బారిన పడుతుండడంతో నివారణ చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఉచిత వ్యాక్సి నేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యాసంస్థల్లో విద్యార్థినులకు వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి 14 సంవత్సరాల వయస్సు ఉన్న ప్రతీ బాలికకు వ్యాక్సినేషన్ ఇప్పించాలన్నారు. మహిళా దినోత్సవం రోజున ప్రారంభమైన నేటి నుండి రేగొండ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లో అందుబాటులో ఉంటుందన్నారు..ఈ వ్యాక్సిన్ ఉచితంగా అందించబడుతుందన్నారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పి హేచ్ సి లో అందుబాటులో ఉంటుందన్నారు.కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని అన్నారు.

# గద్దర్ స్ఫూర్తితో ప్రజాసేవకు కట్టుబాటు

### ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హసన్ పర్తి, మర్చి 30 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ఉద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసి, తన గాత్రంతో లక్షలాది మందిని ఉద్యమ మార్గంలో నడిపించిన మహానుభావుడు వేషధారణలో ఈ రోజు ప్రజల ముందుకు రావడం నా రాజకీయ జీవితంలో గౌరవప్రదమైన క్షణంగా భావిస్తున్నాను అని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు తెలిపారు. గద్దర్ ఆలోచనలు, ఆశయాలు కేవలం చరిత్రలోనే పరిమితం కాకుండా ప్రస్తుత రాజకీయాల్లో కూడా ప్రతిబింబించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం సాధన కోసం నిరంతరం పోరాడాలని గద్దర్ చూపిన మార్గం ప్రతి ప్రజాప్రతినిధికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.తెలంగాణ సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం, సామాజిక సమానత్వం సాధన కోసం తన కట్టుబాటు ఎప్పటికీ అచంచలంగా కొనసాగుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పునరుద్ఘాటించారు.

# ఏప్రిల్ 2 అన్ని గ్రామాల్లో గ్రామసభలు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.



**భూపాలపల్లి మర్చి 30 పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి : 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామ-సభలు నిర్వహించేందుకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ-సభలను సమర్థవంతంగా నిర్వహించి, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పురోగతిని ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. గ్రామసభల్లో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల వివరాలను పారదర్శకంగా ప్రదర్శించాలని అధికారులకు సూచించారు. గ్రామ సభలు నిర్వహణకు ముందస్తుగానే షెడ్యూల్ తయారు చేసి పంచాయతి కార్యదర్శులకు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. నిర్దేశించిన ప్రాంతంలో గ్రామసభలు నిర్వహణతో పాటు గ్రామంలో ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల జాభితా చదివి పినిపించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణ, పంచాయతీ అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో డ్రైవర్లకు కంటి పరీక్షలు



**ఏటూరు నాగారం మార్చి 29 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద శనివారం వాహన డ్రైవర్లకు స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ఖతీతీఅజవ అండ్ ఖశ్రీఅజవ అనే కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ... రోడ్డు ప్రమాదాలు జరగడానికి కంటి చూపు కూడా ఒక కారణమని తెలిపారు. వాహనాన్ని నడిపేటప్పుడు వెనక ముందు చక్కగా చూసుకుంటూ అని అన్ని నడపాలని సూచించారు. ముఖ్యంగా డ్రైవర్ లందరూ లైసెన్స్ కలిగి ఉండాలని, రోడ్డు నియమ నిబంధనలు తప్పకుండా తెలిసి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని డ్రైవర్ అందరికీ కంటి పరీక్షలు చేయించినట్లు సిఐ తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నలుపు రాదని, నిద్ర మత్తులో కూడా వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నట్లు సిఐ తెలిపారు తప్పకుండా ప్రతి ఒక్క డ్రైవర్ పూజా తప్పకుండా రోడ్డు నియమ నిబంధనలు పాటించినట్లయితే ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐతోపాటు ఎస్ఐ మహేష్ పోలీస్ సిబ్బంది, డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం

### అందించిన కాంగ్రెస్ నాయకులు



**ఏటూరు నాగారం మార్చి 29 (పీపుల్స్ డైరీ) :** మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, ములుగు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్, రాష్ట్ర యువజన కార్యదర్శి కుంజా సూర్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్నల సూచనలమేరకు, మండల నాయకులు చిటమట రఘు ఆధ్వర్యంలో సోమవారం దశదిన కర్మ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి, నివాళులర్పించి, ఆర్థిక సహాయం అందజేశారు.ఏటూరునాగారం మండలం, శంకరాజుపల్లి గ్రామానికి చెందిన లెంకల చంద్రయ్య ఇటీవల మృతి చెందగా సోమవారం మృతుడి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, మండల కాంగ్రెస్ నాయకుల సహకారంతో 50 కేజీల రైస్ మరియు 3000/-ఆర్థిక సహాయం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఏ డైరెక్టర్ వసంత శ్రీనివాస్, జిల్లా ఎస్సి సెల్ కార్యదర్శి కొండగొర్ల పోషయ్య, సర్పంచ్ దేవులపల్లి విజయ్ కుమార్, సర్పంచ్ గద్దల నవీన్, కావిరి అర్జున్, గ్రామ కమిటీ అధ్యక్షులు కావిరి మొండయ్య, జాడి సత్యనారాయణ, తాటి నీలాద్రి, కొండగొర్ల నర్సింహులు, కొండగొర్ల రాజేష్, సోదారి కుమార్, సప్పిడి రాంబాబు, అల్లంల చంటి, పొలం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరు నాగారం -తాడ్వాయి మధ్య గాలివాన బీభత్సవం

### కిలోమీటర్ పైన ట్రాఫిక్ జామ్



**ఏటూరు నాగారం మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** సోమవారం సాయంకాలం ఎటూర్ నాగారం తాడ్వాయి మధ్య ఉరుములు మెరుపులతో కూడిన బీభత్సమైన గాలి సృష్టించడంతో 163 రహదారి తాడువాయి హరిత హోటల్ సమీపాన చెట్లు విరిగి పడిపోయాయి. దీంతో ఇరువైపులా కిలోమీటర్ల వరకు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. దీనివల్ల ఆర్టిసి బస్సులు దాదాపు అరగంట సేపు ఆగిపోవడంతో ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు చెట్లను తొలగించేందుకు ప్రయత్నం చేశారు. అరగంటకు పైగా ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలి

**దళిత నేతలను బెదిరిస్తే సహించేది లేదు మేడ్చల్ యువజన అధ్యక్షుడు లవంగ్ రాకేష్**



**మేడ్చల్ మార్చి 30 (పీపుల్స్ డైరీ):-** తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా దళిత నాయకుడిని ఉద్దేశించి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి "గన్‌తో కాలుస్తా, తొక్కి పారేస్తా" అంటూ అహంకారపూరితంగా, బెదిరింపు ధోరణిలో మాట్లాడటం తీవ్రంగా ఖండనీయమని నాయకులు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలిచే అసెంబ్లీలో ఇలాంటి భాష ఉపయోగించడం అత్యంత దురదృష్టకరమని, ఇది దళిత సమాజాన్ని అవమానించే చర్యగా భావిస్తున్నామని మేడ్చల్ యువజన విభాగం అధ్యక్షుడు లవంగ్ రాకేష్ అన్నారు. దళిత నాయకులను బెదిరించడం, అవమానించడం, అణగదొక్కే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. ప్రజా ప్రతినిధిగా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇలాంటి హింసాత్మక వ్యాఖ్యలు చేయడం సరికాదని మండిపడ్డారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తన వ్యాఖ్యలపై వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని యెడల దళిత సంఘాలు, ప్రజాసంఘాలతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టి, ఆయన వైఖరికి తగిన బుద్ధి చెప్పేలా ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, ప్రజాస్వామ్య విలువలను కాపాడే బాధ్యత అందరిపై ఉందని తెలిపారు.

# డీటీఎఫ్ సదస్సును విజయవంతం చేయండి

**డిటీఎఫ్ జోన్ అధ్యక్షులు ఏబూషి శ్రీనివాస్**



**జమ్మికుంట. మార్చ్ 31పీపుల్స్ డైరీ :** రేపు అనగా 31 3 2026 రోజున డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జమ్మికుంట జోన్ జోన్ ఆధ్వర్యంలో ఆకునూరి మురళి కమిషన్ ఇచ్చిన నివేదికపై జమ్మికుంట బాలుర ఉన్నత పాఠశాల లో అవగాహన సదస్సు ఏర్పాటు చేయనైనది. ఇట్టి సదస్సుకు డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి లింగారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి రాజిరెడ్డి, రాష్ట్ర పూర్వాధ్యక్షులు ఎం రఘు శంకర్ రెడ్డి హాజరవుతున్నారు కావున జమ్మికుంట ఇల్లంతకుంట వీణవంక మండలాల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మరియు జోన్ అధ్యక్షులు ఏబూషి శ్రీనివాస్ ఒక ప్రకటనలో కోరారు.

# డంపింగ్ యార్డు రద్దు చేయాలని బిజెపి నిరసన



**హుజురాబాద్ టౌన్ మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** హుజురాబాద్ పట్టణ పరిధిలో ఉన్న డంపింగ్ యార్డు వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిజెపి మండల, పట్టణ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. డంపింగ్ యార్డు వల్ల స్థానిక ప్రజలు పర్యావరణ కాలుష్యం దుర్వాసన ఆరోగ్య సమస్యలు రోజు రోజుకు పెరుగుతు న్నాయని అందువల్ల డంపింగ్ యార్డు ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేదంటే భవిష్యత్తులో మరిన్ని ఆందోళనలు చేపడతామని హెచ్చ రచించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం లో వినతిపత్రం అందజేసినారు ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు రాముల కొమురయ్య, పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు. జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ పైళ్ల వెంకట్ రెడ్డి పారిపెల్లి కొండాల్ రెడ్డి, కౌన్సిలర్ తూర్పాటి లక్ష్మి దుర్గ నరాల రాజశేఖర్ తిప్పబతిని రాజు మర్రి రవిందర్, నరెడ్ల చైతన్య రెడ్డి, కొంకటి రమేష్ మంచికట్ల మురళి , బిజెపి హుజురాబాద్ మండల పట్టణ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ డ్రైనేజీ పరిశీలిన

**హౌసింగ్ బోర్డ్ కాలని నుండి వస్తున్నా అండర్ డ్రైనేజీ మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) తో కలిసి పరిశీలించిన మున్సిపల్ అధికారులు..**



**జమ్మికుంట. మార్చ్ పీపుల్స్ డైరీ :**ఇటీవల జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ శ్రీ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) వర్షకాలంలో వరదనీటి విషయంలో జమ్మికుంట పట్టణంలో ప్రధాన సమస్యగా ముందుండే హౌసింగ్ బోర్డ్ కాలనీ అండర్ డ్రైనేజ్ లో దిగి డ్రైనేజీ వ్యవస్థ పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ఈరోజు మున్సిపల్ అధికారులు టీపీవో శ్రీదర్,టీపీస్ రాజ్ కుమార్ ను తీసుకొచ్చి డ్రైనేజీ సమస్య గురించి వివరించి రానున్న వర్షాకాలంలో వరద నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు అవసరమైన డ్రైన్ నిర్మించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు...

# పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- **పేదల సొంతింటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతుంది**
- **ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో మేడ్చల్ నాయకులు**



**మేడ్చల్ మార్చి 30 (పీపుల్స్ డైరీ):-**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డుకు చెందిన కౌడే పద్మ శ్రీనివాస్ కురుమ నూతన ఇందిరమ్మ ప్రారంభోత్సవం కాంగ్రెస్ నాయకులు. ఈ సందర్భంగా వారు మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని, పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని, ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు, పట్టణాలు లేవని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు...

ఈ కార్యక్రమంలో మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్నగారి సంతోష్ గౌడ్, పానుగంటి మహేష్ కుమార్, మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి, మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ, మేడ్చల్ మున్సిపాలిటీ ఎస్ సి సెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్, ఘనపురం మల్లేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు...

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

**ఆరోగ్య కేంద్రంలో ఎదుట ధర్నా**

**నల్ల బ్యాడ్జిలతో నిరసన విధులు బహిష్కరణ..**

**భూపాలపల్లి (రేగొండ )మర్చి 30 పీపుల్స్ డైరీ :** రేగొండ : ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని రేగొండ గోరి కొత్తపల్లి మండలల అధ్యక్షురాలు మైస రజిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకుసోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎదుట ఆశా వర్కర్లు విధులు బహిష్కరించి నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలుపుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రజిత మాట్లాడుతూ ఆశావర్కర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు, పెన్షనను నెలకు రూ.10వేలు చెల్లించాలన్నారు. 20ఏళ్లుగా పనిచేస్తున్న ఆశా వర్కర్ల వేతనాలను నిత్యావసర ధరలకు అనుగుణంగా పెంచాలన్నారు. ఏఎనఎం, ఎంఎల్ హెచపీలు చేసే పనులను ఆశా వర్కర్ల చేత చేయిస్తున్నారని, ఆశ వర్కర్స్ పై పనిభారం తగ్గిం చాలన్నారు. ఆశావర్కర్ల వేతనాలను రూ.20వేలకు పెంచాలని, ఆశాలకు గ్రూప్ ఇన్సూరెన్స రూ.10 లక్షలు చేయాలని ప్రభుత్వ సెలవులతో పాటు, మెడికల్ లీవులు మంజూరు చేయాల న్నారు. ఆశాలు మరణిస్తే వారి కుటుంబీకులకు ఆశా వర్కర్ పోస్టు మంజూరు చేయా లన్నారు. ఈ కార్యక్రమం లో మండలంలోని ఆశ వర్కర్స్ పాల్గొన్నారు...



# ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం

**ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ**



**భూపాలపల్లి మర్చి 30 పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ప్రజాదివాస్ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన పిర్యాదు దారుల నుండి మొత్తం 20 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు జారీ చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ, మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియో గించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధాన ంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రత లను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని త్వరితగతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు..

# కాళీ బిందెలతో కీసర సర్కిల్ కార్యాలయం ఎదుట మహిళల ఆందోళన

- **నీటి కోసం పోరాటం -- 7 నెలలుగా ఇందిరమ్మ కాలనీ వాసుల వేదన**




**మేడ్చల్ కీసర మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** పేదల ప్రాథమిక అవసరమైన తాగునీటి కోసం మహిళలు వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి కీసరలో వెలుగుచూసింది. కీసర సర్కిల్ పరిధిలోని కీసర డివిజన్ చిర్యాల్ జిన్నారం కాలనీలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లలో నివసిస్తున్న మహిళలు సోమవారం కీసర సర్కిల్ కార్యాలయం వద్ద కాళీ బిందెలతో నిరసనకు దిగారు. గత ఏడు నెలలుగా తమ కాలనీలో తాగునీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయిందని, ప్రతి రోజు నీళ్ల కోసం అవస్థలు పడుతున్నామని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా, అధికారులు మాత్రం కనీస స్పందన చూపడం లేదని విమర్శించారు. పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోవడంతో, ప్రజావాణి కార్యక్రమంలో కూడా తమ సమస్యలను వినిపించినా ఎలాంటి పరిష్కారం రాలేదని తెలిపారు. సమస్యను పట్టించుకోకపోవడం వల్లే ఈరోజు కాళీ బిందెలతో నిరసనకు దిగాల్సి వచ్చిందని అన్నారు. జీహెచ్ఎంసీలో విలీనం అయిన తర్వాత తమ కాలనీ అభివృద్ధి అవుతుందని ఆశించినా, పరిస్థితి మరింత దయనీయంగా మారిందని మహిళలు పేర్కొన్నారు. టాక్స్ వసూలు చేయడంలో చూపుతున్న చురుకుదనం, తాగునీరు అందించడంలో కనిపించడం లేదని మండిపడ్డారు. "మాకు పన్నులు వేయడం మాత్రమే తెలుసు... కానీ నీళ్లు ఇవ్వడం మాత్రం తెలియదా?" అంటూ మహిళలు అధికారులను ప్రశ్నించారు. "ప్రతిరోజూ టాక్స్ కోసం వస్తారు, కానీ మా సమస్యలు చూడటానికి ఒక్కసారి కూడా రావడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిరసనతో కీసర సర్కిల్ కార్యాలయం వద్ద కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని మహిళలు హెచ్చరించారు. "ఏడు నెలలుగా నీళ్ల కోసం బాధపడుతున్నాం... పిల్లలతో కలిసి ఇబ్బందులు పడుతున్నాం. ఎన్నిసార్లు చెప్పినా స్పందన లేదు. ఇప్పటికైనా అధికారులు మాకు న్యాయం చేయాలి" -- బాధిత మహిళలు

# బాలాజీ నగర్ అడ్డా వద్ద ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలి: సిఐటియు

- **హమాలి, భవన నిర్మాణ కార్మికుల కోసం రూ.5 భోజన పథకం డిమాండ్ -- డిప్యూటీ కమిషనర్‌కు వినతి**
- **సీఐటీయూ కీసర మండల కార్యదర్శి బంగారు నర్సింగరావు**
- **కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వసంత**

**మేడ్చల్ కీసర మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) పరిధిలోని కీసర సర్కిల్--01, జవహర్ నగర్ డివిజన్--03లో ఉన్న బాలాజీ నగర్ అడ్డా వద్ద హమాలి మరియు భవన నిర్మాణ కార్మికుల కోసం ఐదు రూపాయల భోజనం పథకం కింద ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ మేరకు కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత కి సిఐటియు నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ విషయాన్ని మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు చింతకింది అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అడ్డా కార్మికులకు రోజువారీ ఉపాధి దొరకడం కష్టంగా మారిందని, చాలా మంది కార్మికులు అర్ధకలితోనే రోజులు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జవహర్ నగర్, బాలాజీ నగర్ అడ్డా ప్రాంతాల్లో సుమారు 300 మందికి పైగా కార్మికులు ప్రతిరోజూ పని కోసం ఎదురుచూస్తున్నారని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం వెంటనే ఇందిరమ్మ క్యాంటీన్ ద్వారా రూ.5 భోజనం పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రంపై స్పందించిన డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత గారు, సమస్యను పరిగణలోకి తీసుకుని వీలైనంత త్వరగా ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కీసర మండల కార్యదర్శి బంగారు నర్సింగ్ రావు, నాయకులు నగేష్, శివన్నారాయణ, కుమార్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**ట్రాక్టర్ యజమాని, డ్రైవర్ ల పై కేసు నమోదు**

**భూపాలపల్లి ( రేగొండ )మర్చి 30పీపుల్స్ డైరీ :** రేగొండ : రేగొండ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసినట్లు రేగొండ ఎస్సై. సుధాకర్ తెలిపారు. రేగొండ మండలానికి చెందిన ట్రాక్టర్ యజమానిగోళ్లేనా కుమార్, శ్రీపతి మహేందర్, అంకం రాజేందర్, శ్రీనివాస్ రావు, ట్రాక్టర్ డ్రైవర్ నగేష్, నితిన్, రాజు, అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తూ ఉండగా కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అక్రమ ఇసుక రవాణా చేసే వారిపై చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, సరైన అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తే తప్పనిసరిగా కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని అన్నారు. ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాల గురించి పోలీసులకు సమాచారం అందించాలని కోరారు..



పీపుల్స్‌డైరీ
కరీంనగర్
మంగళవారం, 30 మార్చ్ 2026
సంపుటి : 18, సంచిక : 37


# దళితుల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కౌశిక్ రెడ్డి బహిరంగ క్షమాపణలు తెలపాలి

- ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు



**మేడ్చల్, మార్చ్ 30 (పీపుల్స్ డైరీ):** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన దళిత మంత్రి వివేక్ వెంకటస్వామిని, వరంగల్ శాసనసభ్యులు కడియం శ్రీహరిని అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉద్దేశిస్తూ గౌరవ అసెంబ్లీలో అనుచిత వాఖ్యలు చేస్తూ తుపాకీతో కాల్చేస్తాను అని సైగలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మను మేడ్చల్ లో కాంగ్రెస్ నేతలు దహనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సభ్యులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేని పక్షంలో పాడి కౌశిక్ రెడ్డి అనే పిచ్చోడిని సమాజం నుండి వెలివేయాలని ఇలాంటి పిచ్చోడిని ఎక్కడ తిరిగిన చెప్పులతో భౌతికంగా కూడా దాడులు చేస్తామని హెచ్చరించారు. రాష్ట్రంలో కౌశిక్ రెడ్డి ఎక్కడ కనిపించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు చెప్పులతో స్వాగతం పలకాలనీ అన్నారు ఈ కార్యక్రమంలో మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పానుగంటి మహేష్ కుమార్,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ,మాజీ కౌన్సిలర్స్ నడికొప్పు నాగరాజు ముదిరాజ్,జాకట దేవరాజు, కౌడే మహేష్ కురుమ, నడికొప్పు బాల మల్లేష్ ముదిరాజ్, రామన్న గారి రాఘవేందర్ గౌడ్, రామన్న గారి సంతోష్ గౌడ్ గారు, మోహన్ ముదిరాజ్, గర్దస్ నరేందర్ , మహిళా అధ్యక్షురాలు ప్రేమలత , మనడికోప్పు రంజిత్ ముదిరాజ్, దుబ్బ రామస్వామి ముదిరాజ్, నవీన్, యూత్ కంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి, ఎన్ ఎస్ యుఐ అధ్యక్షులు గుండా శ్రీధర్ కురుమ, మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ ఆరీఫ్,మహిళా కాంగ్రెస్ నాయకురాలు వినోద, మల్లిశ్వరి, రేణుక, చిన్న రేణుక, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గణపురంలో కుక్కల భయం... వరుస దాడులతో ప్రజలలో గుబులు

- ఇద్దరిపై దాడులు.. కాలికి తీవ్ర గాయాలు
- మండల కేంద్రంలో స్వైరవిహారం చేస్తున్న వీధికుక్కలు
- చర్యలు తీసుకోరా..? పంచాయతీపై స్థానికుల ఆగ్రహం







**పీపుల్స్ డైరీ, గణపురం :** మండల కేంద్రంలో వీధికుక్కల బెడద రోజురోజుకీ పెరుగుతూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. వరుసగా రెండు రోజుల్లో ఇద్దరిపై కుక్కలు దాడి చేయడం స్థానికుల్లో తీవ్ర ఆందోళన రేకెత్తించింది. రోడ్లపై గుంపులుగా తిరుగుతున్న కుక్కలు ఎవరినైనా లక్ష్యంగా చేసుకుని దాడి చేస్తున్న ఘటనలు పెరుగుతుండటంతో ప్రజలు బయటకు రావడానికే భయపడే పరిస్థితి ఏర్పడింది. శనివారం పాత తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని సబ్‌స్టేషన్ వద్ద దామ చేరాలు అనే వ్యక్తి కుక్కలు దాడి చేశాయి. తన పని నిమిత్తం అక్కడికి వెళ్తుండగా, ఒక్కసారిగా కుక్కల గుంపు ఆయనపై దాడి చేసి కాలికి తీవ్రంగా కరిచింది. అటుగా వెళ్తున్న స్థానికులు గమనించి వెంటనే స్పందించి కుక్కలను తరిమివేయ డంతో ప్రమాదం తప్పింది. తీవ్ర గాయాలతో బాధపడు తున్న చేరాలను స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ఘటనతో ప్రజలు అప్రమత్తం అవుతుం డగానే ఆదివారం మరో దాడి చోటుచేసు కోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. మండల కేంద్రానికి చెందిన సర్దార్ అనే వృద్ధుడు తన పని నిమిత్తం వెళ్తుండగా కుక్కల గుంపు ఒక్కసారిగా ఆయనపై విరుచుకుపడింది. వృద్ధుడిని చుట్టుముట్టి కరిచడంతో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి. అక్కడున్న వారు గమనించి కుక్కలను తరిమివేసి ఆయనను రక్షించారు. అనంతరం గాయపడిన సర్దార్‌ను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇటీవల కాలంలో మండల కేంద్రంలో వీధికుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. రాత్రివేళలతో పాటు పగలు కూడా కుక్కలు గుంపులుగా తిరుగుతూ రోడ్లపై వెళ్లే వారిపై మొరిగి, వెంటపడుతూ భయపెడుతున్నాయి. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలకు వెళ్లే చిన్నారులు కూడా భయంతో వణికిపోతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కల దాడుల ఘటనలు పెరుగుతు న్నప్పటికీ సంబంధిత పంచాయతీ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కుక్కల నియంత్రణ, పట్టివేత, టీకాలు వంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నప్పటికీ అవి కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వీధికుక్కల బెడదను నివారించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, లేకపోతే మరింత తీవ్రమైన ఘటనలు చోటుచేసుకునే ప్రమాదం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# వంగర ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ నిర్మాణంపై ప్రభుత్వ నిర్లక్ష్యం

- బీఆర్ఎస్ నాయకులు సీనియర్ కండె సుధాకర్
- దేవాలయ భూముల నిధులపై స్పష్టత కరువు





**భీమదేవరపల్లి,మార్చి 30 (పీపుల్స్ డైరీ ) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం, మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు స్వగ్రామమైన వంగరలో ప్రతిష్టాత్మకం గా తలపెట్టిన 'స్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్' పట్ల ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కండె సుధాకర్ తీవ్రంగా ఖండించారు.సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుత గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే లక్ష్యంతో 242.71 ఎకరాల్లో,సుమారు ₹47.5 కోట్ల అంచనా వ్యయంతో ఈ యూనిట్‌ను ప్రారంభించారు. అయితే ప్రభుత్వం మారి కాలం గడుస్తున్నా,ఈ ప్రాజెక్టు అడుగు ముందుకు పడకపోవడం శోచనీయ మన్నారు. 2025 ప్రారంభంలోనే పర్యావరణ అనుమతులు వచ్చినప్పటికీ, మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం విఫలమైందని సుధాకర్ విమర్శిం చారు.నేడు ప్రాజెక్టు స్థలమంతా పిచ్చిమొక్కలు,చెట్లతో నిండి అడవిని తలపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వంగర దేవాలయానికి సంబంధించిన సుమారు 4 ఎకరాల భూమిని సేకరించిన ప్రభుత్వం,దానికి సంబంధించిన నిధుల విషయంలో పారదర్శకత పాటించడం లేదని ఆరోపించారు.గత ప్రభుత్వ హయాంలోనే బోర్లకు, బావులకు,మామిడి తోటలకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించడం జరిగింది. అయినప్పటికీ,ఇంకా కొంతమంది రైతులు అక్కడ మామిడి తోటల సాగు చేసుకుంటూ లబ్ధి పొందుతున్నారని,దీని వెనుక అధికారులు లేదా ప్రభుత్వ పెద్దల వాటా ఏమైనా ఉందా అని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.పీవీ జ్ఞాపకార్థం నిర్మిస్తున్న విజ్ఞాన వేదిక పనులను పూర్తి చేయాలని,అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభిం చాలన్నారు. స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అవసరమైన నిధులు విడుదల చేయాలి.వందలాది మంది యువతకు ఉపాధి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించే ఈ ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. "భారతరత్న పీవీ నరసింహారావు జన్మభూమిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి కనీస గౌరవం లేదని ఈ జాప్యం చూస్తుంటే అర్థమవుతోం దన్నారు.వెంటనే పనులు ప్రారంభించకపోతే ప్రజల పక్షాన ఉద్యమిస్తామని తెలిపారు.

# గర్భాశయ క్యాన్సర్ నివారణకు ముందడుగు

జిల్లా కలెక్టర్ మను చౌదరి

- జిల్లా వ్యాప్తంగా బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రారంభం
- ప్రతి బాలికకు వ్యాక్సిన్ అందేలా చర్యలు కలెక్టర్ మను చౌదరి
- 24/7 పిహెచ్‌సీల ద్వారా అవగాహన, పూర్తి స్థాయి అమలులి



**మేడ్చల్ కీసర మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా, కీసర: మహిళల ఆరోగ్య రక్షణలో కీలకమైన గర్భాశయ క్యాన్సర్ నివారణ దిశగా మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కీలక అడుగు వేసింది. 14--15 సంవత్సరాల వయస్సు గల బాలికలకు హెచ్‌పీవీ (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్ అందించే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ మను చౌదరి కీసర మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవిష్యత్తులో ప్రాణాంతకంగా మారే గర్భాశయ క్యాన్సర్‌ను ముందుగానే నివారించేందుకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అత్యంత ప్రభావవంతమైందని తెలిపారు. జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్, హాస్టల్స్, పాఠశాలల్లో చదువుతున్న బాలికలందరికీ ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.వ్యాక్సినేషన్ ప్రక్రియపై ప్రత్యక్షంగా తెలుసుకున్న కలెక్టర్, డోసుల వివరాలు, అమలు విధానం గురించి ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వ్యాక్సిన్ తీసుకున్న బాలికలకు సర్టిఫికెట్లు అందజేస్తూ, ఆరోగ్యంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేస్తూ, బీసీ, ఎస్సీ, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టల్స్‌లో చదువుతున్న బాలికలను ప్రత్యేకంగా గుర్తించి వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని సూచించారు. డీఎంహెచ్ఓ ఆధ్వర్యంలో అన్ని శాఖల సమన్వయంతో బాలికలను మొబిలైజ్ చేసి, ఒక్కరికీ కూడా వ్యాక్సిన్ మిస్ కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలోని అన్ని 24/7 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా అమలు చేయాలని, గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు, బాలికల్లో అవగాహన పెంచి స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇతర ప్రాంతాల్లో పనిచేస్తున్న లేదా వివిధ కారణాలతో అందుబాటులో లేని బాలికలను గుర్తించి వారికి కూడా వ్యాక్సిన్ అందించేలా ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు.అనంతరం పిహెచ్‌సీని పరిశీలించిన కలెక్టర్, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించారు. అవసరమైన మరమ్మత్తులకు అనుమతి ఇస్తూ, అదనపు నిధులు అవసరమైతే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. మందుల గదిని తనిఖీ చేసి, ఎక్స్‌పైరీ తేదీలను కచ్చితంగా పరిశీలిస్తూ నాణ్యమైన మందులు అందించాలని సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ రాజేష్, జిల్లా డీఎంహెచ్ఓ ఉమాగౌరి, డిప్యూటీ డీఎంహెచ్ఓ సత్యవతి, పీఓ కౌషిక్, పిహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ మంజుల, ఆరోగ్య సిబ్బంది, బాలికలు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతకు కళ్లే కవచం

## కీసరలో ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

జవహర్ నగర్ ఎ,సి,పి చక్రపాణి



**మేడ్చల్ కీసర మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో డ్రైవర్ల ఆరోగ్యం కీలక పాత్ర పోషిస్తుందనే దృష్ట్యా కీసర పోలీసులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమంలో భాగంగా జవహర్ నగర్ ఎసిపి చక్రపాణి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.రోజువారీ జీవనోపాధి కోసం ఆటో డ్రైవర్లు పగలు--రాత్రి నిరంతరం వాహనాలు నడుపుతుంటారు. దీర్ఘకాలం డ్రైవింగ్ చేయడం, వయస్సు పెరగడం వంటి కారణాలతో చూపు మందగించే ప్రమాదం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో కంటి సమస్యలు గుర్తించకుండా వాహనం నడపడం రోడ్డు ప్రమాదాలకు దారి తీస్తుందని పోలీసులు గుర్తించారు.ఈ నేపథ్యంలో కీసరలోని ఐ హాస్పిటల్‌లో సుమారు 50 మంది ఆటో డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి అద్దాలు వాడాలని సూచించారు. డ్రైవర్ల ఆరోగ్యంపై దృష్టి పెట్టడం ద్వారా ప్రజల ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేస్తున్నామని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎసిపి చక్రపాణి మాట్లాడుతూ, "మన చూపు సరిగ్గా లేకపోతే రోడ్డు పై ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువ. అందుకే ప్రతి డ్రైవర్ తన కంటి ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి. సమయానికి ఐ చెకప్ చేయించుకోవడం చాలా అవసరం" అని అన్నారు.పోలీసులు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఆటో డ్రైవర్లు స్వాగతించారు. ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కీసర సిఐ ఆంజనేయులు, ట్రాఫిక్ సిఐ శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు."డ్రైవర్‌కు చూపే ప్రాణాధారం. కంటి పరీక్షలు చేయించుకుంటే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చు" -- జవహర్ నగర్ ఎసిపి చక్రపాణి

# పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు



**శంకరపట్నం మార్చి: 30 పీపుల్స్ డైరీ :** శంకరపట్నం మండలం లో సోమవారం రోజున మక్త ముత్తారం గ్రామాల్లో పశువుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 255 పశువులకు టీకాలు వేశారు. స్టాఫ్ డాక్టర్ మాధవరావు. సందీప్ కుమార్ అమీర్ ఖాన్, అజహర్, గోపాలమిత్రలు శ్రీనివాస్, మొండయ్య మరియు రైతులు పాల్గొన్నారు. అలాగే సర్పంచులు నేలవేణి మహేష్, మారవేని రాజయ్య. కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఘనంగా సీతారామచంద్రస్వామి శోభాయాత్ర



**ఏటూరు నాగారం మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా సోమవారం శ్రీ సీతారాముల చంద్ర స్వామి శోభాయాత్ర ఘనంగా జరిగింది . స్వామి వారి ఆట పాటలకు భక్తులు నృత్యాలు చేస్తూ రథం ముందుకు సాగింది. రథంలో స్వామివారు ఊరేగింపు ఊరేగుతుండగా భక్తులు రథ ఎదురెల్లి స్వాములవారిని దర్శించుకుని నీళ్లు ఆరేంపు చేసి స్వాగతం పలికారు. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు.

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



**ఎల్కతుర్తి మార్చి 30 ( పీపుల్స్ డైరి ) :** హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై అసెంబ్లీలో అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు తీవ్రంగా ఖండిస్తూ సోమవారం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. వెంటనే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అబ్జర్వర్ పెద్ది వెంకట్ నారాయణ గౌడ్ అశోక్ ముఖర్జీ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి మాజీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి మాజీ సొసైటీ డైరెక్టర్ ముప్పు మహేందర్ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమల్లు రంజిత్ రెడ్డి మాజీ మండల ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్ మాజీ యూత్ మండల అధ్యక్షులు హింగే శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జోజి రెడ్డి రావుల రమేష్ ముప్పు శ్రీను అంబాల స్వామి శనిగరపు వెంకటేష్ డాక్టర్ బుల్లెపోగు రమేష్ అంబాల రమేష్ గోడిశాల అర్జున్ గౌడ్ మాజీ వార్డ్ మెంబర్స్ వినయ్ గౌడ్ అంబాల యువరాజ్ కోరే పున్నాం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అల్టిట్యూడ్ పాఠశాలలో పది సంవత్సరాల వేడుకలు

అభివ్యక్తి 2026'తో ప్రతిభకు వేడుకలు



**ఎల్కతుర్తి మార్చి 29 ( పీపుల్స్ డైరి ) :** సెంట్ థామస్ అల్టిట్యూడ్ పాఠశాల పది సంవత్సరాల విజయవంతమైన ప్రయాణాన్ని పూర్తి చేసుకుని కొత్త దశలోకి అడుగుపెట్టిన సందర్భంగా నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు "అభివ్యక్తి 2026" పేరుతో అంగరంగ వైభవంగా జరిగాయి. పాఠశాల ప్రాంగణం కళాత్మక అలంకరణలతో, విద్యార్థుల సందడితో ఉత్సవ వాతావరణాన్ని తలపించింది. విద్యార్థుల ప్రతిభ ఈ వేడుకల్లో పరాకాష్టకు చేరింది. నృత్యాలు, పాటలు, నాటకాల ద్వారా చిన్నారులు తమ సృజనాత్మకతను చాటుకున్నారు. ముఖ్యంగా వ్యవసాయం గొప్పతనం, దేశభక్తి భావనలు, సమాజపట్ల బాధ్యత వంటి అంశాలను ప్రతిబింబించే నాటికలు ప్రేక్షకులను ఆకట్టుకోవడంతో పాటు ఆలోచింపజేశాయి. సాంప్రదాయ నృత్యాల నుండి ఆధునిక డ్యాన్సుల వరకు ప్రతి ప్రదర్శన ప్రత్యేకంగా నిలిచింది. పాఠశాల కరస్పాండెంట్ పుష్కూరి కార్తీక్ రావు మాట్లాడుతూ విద్యార్థులలోని ప్రతిభను వెలికితీసే వేదికగా ఈ కార్యక్రమం నిలుస్తుందని అన్నారు. పాఠశాల పదేళ్ల ప్రస్థానంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సహకారం అపారమని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రదర్శనలను అభినందిస్తూ, చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ వేడుకలకు హాజరైన తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి ఆనందం వ్యక్తం చేశారు. చివరగా విద్య, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ఎస్ఐ ప్రవీణ్, లక్ష్మణ్ చార్యులు (సోషియల్ వర్కర్, ట్యాక్స్ ప్రాక్టిషనర్, స్కూల్ అడ్వైజర్), సునీల్ కుమార్ (సీడీఆర్, స్టేట్ జనరల్ సెక్రటరీ ఉ కోఆర్డినేటర్, స్కూల్ లీగల్ అడ్వైజర్), జ్ఞానేశ్వర్, రాంబాబు, హసన్పర్తి జోన్ ప్రెసిడెంట్, పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, సరిత, ఆశా బేగం, సురేష్, రమేష్, సరిత, కృష్ణ, కవిత, మమత, శ్వేత, గీత, శ్రావణి, కావ్య, అనుష, స్వప్న, అంబాల లావణ్య, రమ్య, మౌనిక, భవాని, దివ్య, రచన తదితరులు పాల్గొన్నారు.

# పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

కులం పేరుతో దూషించడం, వివక్ష చూపడం చట్టరీత్యా నేరం...

పౌర హక్కుల దినోత్సవం లో సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి..



**చిగురుమామిడి,మార్చి30 (పీపుల్స్ డైరీ) :** పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,గ్రామంలోని ప్రజలంతా కలిసిమెలిసి జీవించాలని సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి తెలిపారు.సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం లంబాడిపల్లె గ్రామంలో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని పురష్కరించుకుని దళిత కాలనీలో గ్రామ సభ నిర్వహించారు.ఈ సమావేశానికి సర్పంచ్ కాటం సంపత్ రెడ్డి,ఎంపీడీవో విజయ్ కుమార్, ఆర్ ఐ తారా దేవితోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొని మాట్లాడారు.దళితులను కులం పేరుతో దూషించడం,వివక్ష చూపడం చట్టరీత్యా నేరమని,అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందని, ఎస్సీ,ఎస్టీలకు రక్షణ కల్పించే చట్టాలున్నాయని, వాటి గురించి అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని చెప్పారు.పౌర హక్కులకు భంగం కలిగించడం నేరమని ప్రతి ఒక్కరు ఇతరుల హక్కులలో జోక్యం చేసుకోవద్దన్నారు.ప్రతి నెల చివరి రోజున గ్రామాల్లో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించి,ఎస్సీ, ఎస్టీలపై అంటరానితనం,కుల వివక్షత, అత్యాచారాలపై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.కాలనీలో తాగునీరు. రహదారులు,విద్యుత్ సంక్షేమ పథకాల అమలు వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నక్క ఓదెలు యాదవ్, వార్డు సభ్యులు మంద లక్ష్మణ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు మంద కిష్టయ్య,గ్రామపంచాయతీ కార్యదర్శి పద్మావతి,జిపిఓ గడ్డం అంజయ్య,ఉపాధ్యాయులు ముద్రకోల మురళి,హాస్టల్ వార్డెన్ మధుసూదన్ రెడ్డి,రెడ్డి సంఘం అధ్యక్షుడు పింగిలి సంపత్ రెడ్డి, అంబేద్కర్ సంఘం నాయకులు బొట్ల కొమురయ్య, మంద మల్లయ్య, మంద మొగిలయ్య, బొట్ల ముండయ్య,జిల్లెల్ల పోచయ్య, విట్టలయ్య,బొట్ల సంపత్,బొట్ల రమేష్,గడ్డం శంకరయ్య,బొట్ల శ్రీకాంత్,జిల్లెల సంపత్,అంబేద్కర్ సంఘం నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బస్టాండ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి

బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి ,బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పరశురరామ్

**హుస్నాబాద్, మార్చి 30, (పీపుల్స్ డైరీ ) :** హుస్నాబాద్ బస్టాండ్ లో ప్రయాణికులు తరచూ దొంగతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారు, బస్టాండ్లో సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల అనేకసార్లు ప్రయాణికులు దగ్గర ఉన్న సెల్ ఫోన్లు, పర్సులు,ఇతర బ్యాగులు దొంగతనానికి గురి కావడం జరిగింది, గతంలో కూడా అనేకమార్లు ఇలా జరగడం జరిగింది, ఇప్పటివరకు కూడా రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు ఈ సొంత నియోజకవర్గం లో కనీసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం లేదని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. హుస్నాబాద్ బస్టాండ్ లో ప్రయాణికులు దొంగతనాలతో ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రయాణికులు బస్సు ఎక్కే క్రమంలో దొంగతనాలు జరగడం బాధాకరం, హుస్నాబాద్ బస్టాండ్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు వారికి భద్రత కల్పించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. హుస్నాబాద్ బస్టాండ్లో ఆధునీకీకరణ పేరుతో రెండు కోట్ల రూపాయల నిధులు ఖర్చుపెట్టి పాత రేకులకు పూత పూసినట్టు చేసి బస్టాండ్ ప్రాంగణాన్ని నూతనంగా నిర్మించినట్టు హంగులు హార్భాటాలు చేయడం తప్ప కనీసం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయకపోవడం చాలా బాధాకరం, బస్టాండ్ లో కనీసం ఫ్యాన్లు తిరిగే పరిస్థితి కూడా లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయాణికుల భద్రత బాధ్యతను తీసుకున్నమని గొప్పలు చెప్పడం తప్ప ఆచరణ మాత్రం శూన్యం కనపడుతుంది.

# తెలంగాణ విద్యా విధానం 2026 పై స్పష్టత ఇవ్వాలి

- డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ.శ్రీనివాస రెడ్డి
- డీటీఫ్ భీమదేవరపల్లి మండల నూతన కార్యవర్గ ఎన్నిక





**భీమదేవరపల్లి, మార్చి 30:(పీపుల్స్ డైరీ ):** తెలంగాణ విద్యా విధానం-2026 పేరుతో ఇటీవల విడుదల చేసిన విద్యా కమిషన్ రిపోర్టుపై ప్రభుత్వం తక్షణమే స్పష్టత ఇవ్వాలని,దీనిపై ఉపాధ్యాయ,విద్యార్థి సంఘాలు, నిపుణులతో చర్చించాలని డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎ. శ్రీనివాస రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం రోజున భీమదేవరపల్లి మండల పరిధిలోని ముల్కనూర్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల అధ్యక్షులు దాసరి రవీందర్ అధ్యక్షతన డీటీఎఫ్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తూ,స్వేచ్ఛను హరిస్తూ అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల వల్ల విద్యా రంగం బలహీనపడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.వచ్చే విద్యా సంవత్సరం నుండైనా బోధనేతర కార్యక్రమాలను తగ్గించి,విద్యారంగ బలోపేతానికి చర్యలు చేపట్టాలని కోరారు. డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ డోరి రమేష్, సీనియర్ నాయకులు ఎన్. భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. పెండింగ్లో ఉన్న వేల కోట్ల రూపాయల ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. 01.07.2023 నుండి పీఆర్సీ అమలు చేయాలి. పెండింగ్ డీఏ లను విడుదల చేయాలి.ఉద్యోగుల ఆరోగ్య పథకంలో 1.5% బేసిక్ పే చెల్లింపు భారాన్ని తగ్గించి, పథకంలో చేరుటకు ఐచ్ఛికతను ఇవ్వాలి. సమావేశం అనంతరం భీమదేవరపల్లి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా డోరి రమేష్, పరిశీలకులుగా ఎన్. భాస్కర్ రెడ్డి వ్యవహరించారు. ఎన్నికైన సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షులు గా దాసరి రవీందర్ (జెడ్పిహెచ్ఎస్ ముల్కనూర్), ప్రధాన కార్యదర్శి గా మాడుగుల నవీన్ కుమార్ (జి.ప.ఉ.పా. గట్ల నర్సింగాపూర్), ఉపాధ్యక్షులు గా వి.సతీష్ కుమార్, జె.స్వప్న,టి.సంపత్, కార్యదర్శులు గా టి.విజయ భాస్కర్, బి.ప్రేమ్ కుమార్, కె. రాజ్ కుమార్,సి.హెచ్. కిరణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్లు ఎ. శ్రీనివాస రెడ్డి, వి.ప్రియదర్శిని,డోరి రమేష్, ఏ.వెంకటేశ్వర్లు,ఎన్. భాస్కర్ రెడ్డి,డా.ఎ.కిషన్, జి.రమణా రెడ్డి,ఆడిట్ కమిటీ సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులు పాల్గొన్నారు.

# జోరుగా కల్తీ పాల దందా-ప్రముఖ బ్రాండ్ల పేర్లతో నకిలీ ప్యాకెట్లు విక్రయం

అధికారుల నిర్లక్ష్యంతో ప్రజారోగ్యంపై ముప్పు



**మేడ్చల్, మార్చి 29 (పీపుల్స్ డైరీ):** జిల్లాలో కల్తీ పాల దందా రోజురోజుకు జోరుగా సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణ ప్రజలు ప్రతిరోజూ వినియోగించే పాలలోనే అక్రమ వ్యాపారులు కల్తీకి పాల్పడుతూ ప్రజారోగ్యంతో చెలగాటం ఆడుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ప్రముఖ పాల కంపెనీల బ్రాండ్ల పేర్లతోనే నకిలీ ప్యాకెట్లు తయారు చేసి మార్కెట్లోకి వదులుతున్నట్లు సమాచారం. అసలు కంపెనీల ప్యాకెట్ల మాదిరిగానే రంగులు, డిజైన్లు, లోగోలు ఉపయోగిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ఈ నకిలీ పాల సరఫరా జరుగుతోందని, ఉదయం వేళల్లో చిన్నచిన్న దుకాణాలు, టీ స్టాళ్లు, హోటళ్లకు కూడా ఈ కల్తీ పాలు చేరుతున్నాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కల్తీ పాలలో నాసిరకం పదార్థాలు, నీరు, రసాయనాలు, నిల్వ పదార్థాలు కలుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో చిన్నారులు, వృద్ధులు, అనారోగ్యం తో బాధపడుతున్న వారు ఆరోగ్య సమస్యలకు గురయ్యే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. పాల నాణ్యతపై సరైన తనిఖీలు లేకపోవడం వల్ల ప్రజలు తెలియకుండానే కల్తీ పాలను వినియోగించే పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. మరోవైపు సంబంధిత ఆహార భద్రత శాఖ, పౌర సరఫరాల శాఖ, స్థానిక అధికారుల పర్యవేక్షణ లోపమే ఈ దందాకు ప్రధాన కారణమని ప్రజలు మండిపడుతున్నారు. పాల సేకరణ కేంద్రాలు, గోదాములు, సరఫరా వాహనాలు, రిటైల్ దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు జరపకపోవడం వల్ల కల్తీ వ్యాపారులు రెచ్చిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న ఇలాంటి కల్తీ పాల ముఠాలపై ప్రత్యేక దాడులు నిర్వహించాలని, నకిలీ పాల తయారీ కేంద్రాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే పాల ప్యాకెట్లు కొనుగోలు చేసే సమయంలో తయారీ తేదీ, గడువు తేదీ, సీల్, వాసన, రంగు, నిల్వ పరిస్థితులను వినియోగదారులు తప్పనిసరిగా పరిశీలించాలని సూచిస్తున్నారు. కల్తీ పాల దందాపై ప్రభుత్వం, అధికారులు తక్షణమే కఠిన చర్యలు చేపట్టకపోతే ప్రజారోగ్యానికి పెను ముప్పు తప్పదనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి

నిమ్మల మనోహర్ టీ యూ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి



**ఎల్కతుర్తి మార్చి 30 పీపుల్స్ డైరీ :** తెలంగాణ రాష్ట్ర సాధనలో దాదాపు 1200 వందల మంది ఆత్మ బలిధానాల వల్ల వివిధ రూపాల పోరాట ఫలితమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని నిమ్మల మనోహర్ అన్నారు సోమవారం ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులను అరెస్ట్ చేయడం అన్యాయమని అన్నారు.అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఉద్యమకారులకు మొండి చేయి చూపింది దు య్యబట్టారు కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎలక్షన్ల ప్రచారంలో భాగంగా, హైదరాబాద్ తుక్కుగూడ, బహిరంగ సభలో రాజీవ్ గాంధీ రేవంత్ రెడ్డి మేము అధికారంలోకి వస్తే ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, మరియు ప్రతి ఉద్యమకారుడికి 25 వేల పెన్షన్స్ సౌకర్యం, కల్పిస్తానని ఆ బహిరంగ సభలో హామీ ఇచ్చారని అన్నారు.మేనిఫెస్టోలో 6 గ్యారంటీలలో ఆరవ గ్యారంటీగా, ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల ఇంటి స్థలము ఇస్తానని అందులో పేర్కొనడం జరిగింది, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు దగ్గర పడుతున్న గతంలో జరిగిన అసెంబ్లీ సమావేశాలలో మరియు ఇప్పుడు జరుగుతున్నటువంటి అసెంబ్లీ సమావేశంలో కూడా ఉద్యమకారుల విషయం తీసుకురాకపోవడం సోచనీయం 1200 మంది తెలంగాణ రాష్ట్రం కోసం వివిధ రకాలుగా బలిదానాలు చేసుకున్న కుటుంబాలలో 400 మంది కి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి, మరియు 550 మంది సంస్కృతిక కళాకారులకు నెలవారి బ్రుతి కల్పించి అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం చేతులు దులుపుకుంది అన్నారు.తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కార్డు,250 గజాల ఇంటి స్థలము, నెలకు 25వేల రూపాయల పెన్షన్స్ సౌకర్యము, మరియు బస్సు పాసు, రైలు పాసు, హెల్త్ కార్డు, పదివేల కోట్ల రూపాయలతో, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.


# కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట లో భూమి సుపోషణ - సంరక్షణ వేడుకలు



**జమ్మికుంట. మార్చి 30పీపుల్స్ డైరీ :** సోమవారం రోజున కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట నందు గ్రామ నవ నిర్మాణ సంస్థ సంస్థాపకులు కీ. శే శ్రీ పరిపాటి జనార్ధన్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా దేశ వ్యాప్త జన అభియాన్ లో భాగంగా భూమి సుపోషణ - సంరక్షణ అను కార్యక్రమం ను నిర్వహించుకోవడం జరిగింది.దీనిలో భాగంగా గ్రామ నవ నిర్మాణ సంస్థ సంస్థాపకులు కీ. శే శ్రీ పరిపాటి జనార్ధన్ రెడ్డి గారూ మాజీ శాసన సభ సభ్యులు గా ఎనలేని కృషినీ మరియు కుష్టు వ్యాధి గ్రస్తులకు వారి సేవా అందించారని స్మరించుకోవడం జరిగింది. అలాగే కృషి విజ్ఞాన కేంద్రం నీ స్థాపించి వ్యవసాయ అనుబంధ రంగం లో రైతులకు ఎన్నో సాంకేతిక విషయాలపై అవగాహన కలిగేలా పాటు పడ్డారని మాట్లాడుకోవడం జరిగింది. అదే విధంగా భూసుపోషణ - సంరక్షణ దేశ వ్యాప్త జన అభియాన్ లో భాగంగా కే.వి. కే లో గోమాత - భూమాత - భారత మాత నినాదం తో భూమి పూజ మరియు గోవు పూజ నిర్వహించుకొని ప్రస్తుతం రసాయన ఎరువుల వాడకం వల్ల నేల సారం దెబ్బతింటుందని ని కావున రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారా నేలను ప్రకృతిని పరిరక్షించుకోవాలని తెలపడం జరిగింది. చివరగా ప్రకృతిని ఉ నేల పరిరక్షణ లో భాగంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథి గా జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి భాగ్యలక్ష్మి గారు మరియు కేవికే ప్రధాన కార్యదర్శి శ్రీ పరిపాటి విజయ్ గోపాల్ రెడ్డి గారు, కేవికే సీనియర్ సైంటిస్టు హెడ్ డా ఎన్ వెంకటేశ్వర్ రావు గారు ఉ కేవికే శాస్త్రవేత్తలు సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వ్యవసాయ విద్యార్థిని విద్యార్థులు ఉ రైతులు పాల్గొనడం జరిగింది.

# అక్రమంగా స్కూల్ డయాస్ ను కూల్చివేసిన కొండపాక సర్పంచ్ దాట్ల విరస్వామి



**వీణవంక మార్చి 30( పీపుల్స్ డైరీ) :** మండలంలోని కొండపాక గ్రామానికి చెందిన జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ లో డయాస్ ని సర్పంచ్ దాట్ల వీరస్వామి అక్రమంగా అధికార దుర్విని యోగం చేసి కూల్చివేశారు. దాని విలువ సుమారు 10 లక్షల వరకు ఉంటుందని డయాస్ ను సర్పంచ్ ఎలాంటి అనుమతులు లేకుండ ఆయన ఇష్టాను సారంగా కూల్చివేయడం పట్ల గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్తులను అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా కూల్చివేసినందుకు విద్యార్థులు ప్రతిరోజు నిర్వహించే ప్రేయర్ కార్యక్రమాలు వివిధ సామాజిక,సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు, జెండా పండుగలలాంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు చాలా ఇబంది పడుతున్నారని ఈ సందర్భంగా గ్రామస్తులు గుర్తు చేశారు.కావున సర్పంచ్ వీరస్వామి మొండి వైఖరిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ సంబంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోని తిరిగి యధావిధిగా డయాస్ ను నిర్మించే విదంగా చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అరుంధతి గిరిబాబు ఉప సర్పంచ్ రామగుండం రాజకుమార్ బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఈదునూరి భూమయ్య బిఆర్ఎస్ సీనియర్ నాయకులు నల్ల గాషా శ్రీనివాస్ మేడుదల రాజు తదితరులు పాల్గొన్నారు.




# విద్యతోనే పిల్లల ముఖాల్లో చిరునవ్వు

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

**మట్టెవాడ, మార్చి 30 (పీపుల్స్ డైరీ):** విద్యతోనే చదువుకునే పిల్లల్లో ఆనందాన్ని చూడొచ్చునని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. సోమవారం ఫోర్ట్ వరంగల్ మండలంలోని గుంటూరుపల్లి మండల ప్రాథమిక పాఠశాలలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ వరంగల్ పోలీస్ కమిషనరేట్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇటుక బట్టీలలో పనిచేస్తున్న వలస కార్మికుల పిల్లలకు సిపి చేతుల మీదుగా ఎడ్యుకేషనల్ సామాగ్రి, యూనిఫార్మ్ పంపిణీ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్ అనేది పోలీసు, వివిధ ప్రభుత్వ అధికారుల సమన్వయంతో జరుగుతుందని ఆ కార్యక్రమంలో భాగంగా స్కూలు బయట ఉన్న పిల్లలందరినీ గుర్తించి తప్పనిసరిగా స్కూల్లో చేర్పించాల్సిన అవకాశం ఉందని తెలిపారు. అందులో భాగంగానే వివిధ రాష్ట్రాల నుంచి ఉపాధి కొరకు ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కుటుంబాలలోని పిల్లలకు సరైన విద్యా అవకాశాలు లేకుండా ఉన్న 120 మంది బాలలను గుర్తించి వారిని అందర్నీ పాఠశాలల్లో చేర్పించడం జరిగింది. ఈ పిల్లలకు సరైన విద్య అందుటకు ప్రత్యేకమైన టీచర్లను, యూనిఫాం, బుక్స్, బ్యాగులు ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ సహకారంతో ఇప్పించడం జరుగుతుందని ఇందుకుగాను పోలీసు విభాగాన్ని, ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగాన్ని, ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ వారిని కమిషనర్ అభినందించారు. అంతేకాకుండా హాజరైన పిల్లలతో ముఖాముఖి నిర్వహించి మీరు ఏం చదువుతున్నారు ఎటువంటి లక్ష్యాలను మీరు సాధిస్తారు అని చెప్పి పిల్లలతో మాట్లాడడం జరిగింది. తద్వారా పిల్లలను, సభ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలకు రక్షణ, భద్రతతో పాటు వారికి విద్య అందించడం అనేది చట్టప్రకారం ముఖ్యమని కావున సరైన విద్యను అందించినప్పుడే పిల్లల మొహంలో చిరునవ్వును చూడొచ్చని సూచించారు. అనంతరం వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ మాట్లాడుతూ పిల్లల రక్షణ సంరక్షణ విషయంలో అందరం సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు. అడిషనల్ డీసీపీ ఎన్.రవి మాట్లాడుతూ ఇటుక బట్టీలో ఓనర్లు గాని ఇతరులు గాని ఎవరైనా పిల్లల్ని పనిలో పెట్టుకున్నట్లైతే జువైనల్ జస్టిస్ యాక్ట్, ఇతర చట్టాల ప్రకారం శిక్ష పడుతుందని హెచ్చరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మామునూరు ఏసిపి వెంకటేష్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఇన్స్పెక్టర్ జె.శ్యాంసుందర్, ఎస్.ఐ సుధాకర్, గుంటూరుపల్లి సర్పంచి శ్రీకాంత్, ఉపసర్పంచి దండ నరేష్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ, ప్రాజెక్టు కోఆర్డినేటర్లు బత్తుల కరుణ ,ఎర్ర శ్రీకాంత్, కుమ్మరి రవికుమార్, ఐజెఎం రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ఆనంద్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ వసుధ, డిసిపిఓ ఉమా షేర్, ఎన్జీవో కోఆర్డినేటర్ శిరీష తదితరులతో పాటు గ్రామ పెద్దలు, ఇతరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా హాజరైన 120 మంది పిల్లలకు ఎడ్యుకేషన్ కిట్స్, యూనిఫామ్ ఇతర సామాగ్రిని అందచేశారు.

## అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయాలి : దొడ్డే శంకర్ మాదిగ



**చిట్యాల, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** దేశంలోని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో భారత రాజ్యాంగ నిర్మాత జ్ఞానానికి చిహ్నమైన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దొడ్డే శంకర్ మాదిగ అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ ఇతర దేశాలు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను విజ్ఞానం విషయంలో ఆదర్శంగా తీసుకొని ఆ దేశాల్లో ఆయన జ్ఞాపకంగా విగ్రహాలు ఏర్పాటు చేస్తుంటే భారతదేశంలో మాత్రం ఆయన దేశానికి చేసిన సేవలను ఆయన విజ్ఞానాన్ని గుర్తించడం లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి దేశంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు కాలేజీలు అన్ని రకాల విద్యాసంస్థల్లో జ్ఞాన చిహ్నమైన బిఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేసి ఆయనను గౌరవించాలని శంకర్ మాదిగ కోరారు.

## కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు 30 వేల వేతనం ఇవ్వాలి



**చిట్యాల, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** పెరిగిన ధరలకు అనుగుణంగా రాష్ట్రంలోని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు నెలకు రూ. 30 వేల వేతనం ఇవ్వాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయ శంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ అన్నారు. సోమ వారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారని ప్రస్తుతం వారికి అందుతున్న చాలీచాలని వేత నాలతో వారు కనీస అవసరాలు తీర్చుకోలేని పరిస్థితిలో ఉన్నా రని తెలిపారు. ప్రభుత్వం అధికారులు స్పందించి కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వారి సీనియార్టీని బట్టి రెగ్యులరైజేషన్ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రస్తుతానికి మాత్రం ముందుగా వారి వేతనాలను రూ.30 వేలకు పెంచి వారిని ఆదుకోవాలని అన్నారు.



## అర్హులైన ప్రతి బాలిక వ్యాక్సిన్ తీసుకోవాలి

### పీహెచ్‌సీలలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్

**గణపురం, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సోమవారం హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. చెల్పూర్ పీహెచ్సిలో జిల్లా వైద్యాధికారి డా. మధుసూదన్, సర్పంచ్ కావాటి రజిత రవీందర్ తో కలిసి ప్రారంభించారు. అలాగే గణపురం పీహెచ్సీలో జరిగిన కార్యక్రమాన్ని సర్పంచ్ కట్కూరి రాధిక, వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గర్భాశయ క్యాన్సర్ నివారణే లక్ష్యంగా ప్రభుత్వం హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఆడపిల్లల్లో భవిష్యత్తులో గర్భాశయ క్యాన్సర్ రాకుండా అడ్డుకోవడంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి బాలిక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పొనగంటి మలహల రావు, మెడికల్ ఆఫీసర్లు స్వాతి, గౌతమ్, గీత, అనూష, హెచ్ ఎస్ విజయలక్ష్మి, పరమేశ్వర్, రమాదేవి, ప్రజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్ ప్రారంభం



**మొగుళ్ళపల్లి, మార్చి 30 (పీపుల్ డైరీ) :** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్ ను మొగుళ్ళపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల విజయ రవీందర్, మండల తాహసిల్దార్ జాలి సునీత ప్రారంభించారు. మొగుళ్లపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి పోరండ్ల నాగరాణి ఆదేశాల మేరకు. మండల వైద్య అధికారి డాక్టర్. నవత ఆధ్వర్యంలో. సోమవారం హెచ్ పివి వ్యాక్సినేషన్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా మొగుళ్లపల్లి గ్రామ సర్పంచ్ మండల తాసిల్దార్. హ్యూఎం (హ్యూమన్ పాపిలోమా వైరస్) వ్యాక్సినేషన్ కార్యక్రమం ఘనంగా హెచ్ పి వి వ్యాక్సినేషన్ ప్రారంభించారు. డాక్టర్ నవత మాట్లాడుతూ. మహిళలు, బాలికలను, సర్వైకల్ క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షించడం. హెచ్ పి వి వైరస్ కారణంగా వచ్చే వ్యాధులను ముందుగానే నివారించేందుకు ఈ వ్యాక్సిన్ ఎంతో ప్రయోజనకరమని డా. నవత తెలిపారు. ఈ హెచ్ పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ముఖ్యంగా 14-15 సంవత్సరాల బాలికలకు టీకా ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి టీ.బి. ముక్త్ భారత్ అభియాన్ కింద టీబీ బాధితులకు పోషకాహార కిట్లు అందజేశారు. ఈ కిట్లు రోగుల ఆరోగ్య పునరుద్ధరణకు ఎంతో ఉపయోగపడతాయని మండలంలోని అర్హులైన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సమీప ఆరోగ్య కేంద్రాలలో హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవాలని. ఈ కార్యక్రమం ప్రభుత్వ ఆరోగ్యశాఖ పర్యవేక్షణలో నిరంతరం కొనసాగుతుందని డాక్టర్ నవత తెలిపారు. ఈ కార్యక్రమంలో. సి హెచ్ ఓ రాజేందర్ ప్రసాద్, హెల్త్ సూపర్వైజర్ సునీత, హెల్త్ అసిస్టెంట్ బిక్షపతి, స్టాఫ్ నర్స్ సరిత, కల్పన, ల్యాబ్ టెక్నీషియన్ సంపూర్ణ, ఎ ఎన్ ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వడదెబ్బ బారిన పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి : కలెక్టర్

**ఖమ్మం, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** జిల్లాలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అన్ని లైన్ డిపార్ట్‌మెంట్లు ముందస్తు జాగ్రత్త చర్యలు సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వడగాల్పుల సందర్భంగా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు (హీట్ వేవ్ ప్రెపరెడ్నెస్), వివిధ శాఖల బాధ్యతలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డిలతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజారోగ్యాన్ని కాపాడడమే ప్రథమ కర్తవ్యమని, వైద్య ఆరోగ్య శాఖ అన్ని ఆసుపత్రులలో హీట్ స్ట్రోక్ చికిత్స ప్రోటోకాల్స్ పాటించాలని, ఓఆర్ఎస్, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య శాఖలో నిర్వహించే కార్యక్రమాల్లో వడ గాల్పుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మున్సిపల్, గ్రామీణాభివృద్ధి శాఖలు జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఉపాధి హామీ పనుల సమయాన్ని సవరించాలని సూచించారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నప్పుడు పాఠశాల సమయంలో మార్పులు చేసేలా చూడాలని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. కార్మిక శాఖ భవన నిర్మాణ కార్మికులకు మధ్యాహ్న సమయంలో విరామం, నీడ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, బయట పనిచేసే వారు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, జిల్లా అధికారులు, తదితరులున్నారు.

## టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గోవిందరావుపేట, మార్చి 30(పీపుల్స్ డైరీ) :** తెలుగుదేశం పార్టీ 44వ సంవత్సరం ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గోవిందరావుపేట మండల కేంద్రంలో ఆదివారం తెలుగుదేశం కార్యకర్తలు ఆవిర్భావ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం జరిగింది, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు జంపాల సత్యనారాయణ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధిని చేయడం కోసమే ఆవిర్భవించిందన్నారు. అంతేకాకుండా పేదవాడి ఆకలి తీర్చడానికి రెండు రూపాయలకు కిలో బియ్యం,50 రూపాయలకే త్రీ హెచ్‌పి హాస్‌పర్ విద్యుత్, కూడు గుడ్డ నినాదంతో, పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేస్తూ,మహిళలకు తండ్రి ఆస్తిలో హక్కును కల్పిస్తూ ఎన్నో సంస్కరణలను తీసుకు రావడం జరిగిందని తెలిపారు, ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం బీసీలకు రాజ్యాధికారం ఇచ్చి రాజకీయంగా ముందుకు నడిపించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందని అన్నారు, ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అనేక సంక్షేమ ఫలాలను అందించి తెలుగుదేశం పార్టీ తెలుగు రాష్ట్రాల్లో కీలకంగా ఈ రకంగా మారిందన్నారు, ఈ కార్యక్రమంలో వల్లభనేని శ్రీనివాస్ రావు,మేక వెంకట్, గుర్రంవేణు, సాంబశివరావు, సదానందం, కాట వెంకటేశ్వర్, బొబ్బ కోటయ్య, మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## పడమటి గూడెం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా!

### సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య యాదవ్

**నర్సింహులపేట, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని పడమటి గూడెం గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం తన ప్రధాన లక్ష్యమని సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య యాదవ్ తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులను చేపడతానన్నారు. గ్రామ ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు నిరంతరం శ్రమిస్తానని ఆయన స్పష్టం చేశారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీ రు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ప్రజల సహకారంతో పడమటి గూడెం గ్రామాన్ని



ఆదర్శ గ్రామంగా నిలిపే దిశగా కృషి చేస్తానని సర్పంచ్ జక్కుల ఉప్పలయ్య యాదవ్ తెలిపారు.


## సీసీ రోడ్డు నాణ్యత ఎక్కడ?

**ఏడాదికే బీటలు వారిన రూ.50 లక్షల పనులు**

**కాంట్రాక్టర్ నిర్లక్ష్యం... అధికారుల పర్యవేక్షణ శూన్యం**

**వర్షం పడితే రోడ్డంతా కొట్టుకుపోతుందనే భయం**

**కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి**



**గణపురం, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని బుద్ధారం తిమ్మాపూ ర్ గ్రామాల మధ్య ఉన్న ఈదుల చెరువు కట్టపై నిర్మించిన సీసీ రోడ్డు నాణ్యతపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉపాధి హామీ నిధులతో సుమారు రూ.50 లక్షల వ్యయంతో గతేడాది అక్టోబర్‌లో చేపట్టిన ఈ పనులు సంవత్సరం పూర్తికాకముందే పగుళ్లకు గురికా వడం స్థానికులను ఆగ్రహానికి గురిచేస్తోంది. కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించ కుండా ఇష్టానుసారంగా పనులు చేయడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తుడు కొంతం గణపతి ఆరోపించారు. నిర్మాణ సమయంలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడం కూడా ప్రధాన కారణమని వారు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే రోడ్డంతా చీలికలు కనిపిస్తు న్నా యని, గట్టిగా వర్షాలు పడితే పూర్తిగా దెబ్బతినే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సొమ్ముతో చేసిన పనులు ఇలా నాసిరకంగా ఉండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తు న్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నాణ్యతతో రోడ్డు పునర్నిర్మాణం చేపట్టాలని కోరారు.

## ఉన్నత స్థానాల్లో ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు

### హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ - వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఘనంగా ప్లాటినం జూబ్లీ వేడుకలు




**మట్టెవాడ, మార్చి 30 (పీపుల్స్ డైరీ):** వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ప్లాటి నం జూబ్లీ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించా రు. దేశ విదేశాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్ పాయ్, ఎన్.పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ వరం గల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు అన్ని విభాగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని అన్నారు. కలెక్టరేట్ లో కూడా ఈ కళాశాలకు చెందిన ఇంజినీర్లు ఉన్నారని తెలిపారు. బీటెక్ చదివిన వారికంటే పాలిటెక్నిక్ చదివిన వారికి ప్రాక్టికల్ నాలెడ్జ్ ఎక్కువగా ఉండి, త్వరగా ఉపాధి అవకాశాలు లభించి స్థిరపడతారని ఆమె చెప్పారు. రూ.28 కోట్లతో నూతన భవన నిర్మాణానికి సహకరించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కళాశాల నూతన భవన ప్రారంభోత్సవానికి మళ్లీ పూర్వ విద్యార్థులందరూ రావాలని ఆకాంక్షించారు. తన కుటుంబానికి కూడా పాలిటెక్నిక్ విద్యతో అనుబంధం ఉందని, తన తండ్రి పాలి టెక్నిక్ చదివి ఉన్నత ఉద్యోగం సాధించారని, ఆ ప్రేరణ తోనే తాను కలెక్టర్ స్థాయికి చేరుకున్నానని చాహత్ బాజ్ పాయ్ వెల్లడించారు. కళాశాల అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఎన్.పిడిసిఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్యకు గొప్ప ప్రాధాన్యం ఉందన్నారు. డిప్లమా, ఇంజినీరింగ్ మధ్య తేడా లేదని, నైపుణ్యమే విజయానికి మూలమని అన్నారు. ఏఐ మనుషులను భర్తీ చేయదని, కొత్త సాంకేతికతలను నేర్చుకుని ముందుకు సాగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఇ.వి.శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ ఈ కళాశాలలో చదవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. దేశ విదేశాల్లో ఉన్న పూర్వ విద్యార్థు లందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చిన ఈ సమ్మేళనం ప్రత్యేకంగా నిలిచిందన్నారు. కార్యక్రమ విజయవంతానికి సహకరించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్, సంగీత కళాశాల బృందం, పూర్వ విద్యార్థులందరికీ నిర్వా హకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు మేకల అక్షయ్ కుమార్, పి.ఆనంద్ కుమార్, జి.మహేందర్ రెడ్డి, జయశ్రీ , కె.వెంకటేశ్వర్లు, దొడ్డిపల్లి కుమార్, గన్ను సురేందర్, శశిధర్, ఎం.భిక్షపతి, ఎం.ప్రకాశ్, బి.విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.



## హెల్మెట్ అనేది మీ కుటుంబం కోసమే : ఇన్స్పెక్టర్ కరుణాకర్

**ఖమ్మం, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** హెల్మెట్ అనేది కేవలం చట్టం కోసం కాదు, మీ కుటుంబం కోసం ధరించాల్సిన రక్షణ కవచమని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ అన్నారు. ద్విచక్ర వాహనం నడిపే వారితో పాటు వెనుక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ధరించి సురక్షిత ప్రయాణం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సురక్షితమైన ప్రయాణాలను ప్రోత్సహించేందుకు ఖమ్మం పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో హెల్మెట్ అవగాహన కార్యక్రమం నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదుట నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించే ఉద్దేశ్యంతో "హెల్మెట్ ఆన్.. లైఫ్ ఆన్" వంటి నినాదాలతో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుతూ, ప్రమాదాల సమ యంలో తల గాయాలు కాకుండా హెల్మెట్ ఎలా రక్షిస్తుందో ఈ అవగాహన ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించి సురక్షితమైన ప్రయాణం చేయాలన్నారు. మనకోసం, మన ఇంటి వాళ్లు ఎదురు చూస్తుంటారని, మన ప్రాణాలు మన కుటుంబానికి ఎంతో ముఖ్యమని గుర్తించుకోవాలని కోరారు.

## సత్తెనపల్లి నర్సయ్యకు ఆర్థిక సహాయం



**ఏన్కూరు, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** తల్లాడ మండలం గంగదేవి పాడు గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులైన సత్తెనపల్లి నర్సయ్య ని కలిసి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని మీ వెనక మేము ఉన్నాము అని ధైర్యం చెప్పి వారి కుటుంబానికి ఏనుకూరు మండల విశ్వబ్రాహ్మణ సంఘం 10,000 రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే వాళ్ల సోదరుడు సత్తెనపల్లి కోటయ్యకి 1000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అత్తులూరి కోటాచారి, ఉపాధ్యక్షులు బండపల్లి బ్రహ్మాచారి, రుద్రాక్షలు నాగచారి, ప్రచార ప్రధాన కార్యదర్శి అనంతోజు కృష్ణ, కోశాధికారి మల్లెల నాగేశ్వరావు, కార్యనిర్వాహణ వర్గ సభ్యులు తునికిపాటి మాధవ చారి , బాణాల ఉపేంద్ర చారి, సత్తెనపల్లి నరసింహచారి , నంబూరు సత్యనారాయణచారి, రాచకొండ శివకోటయ్య చారి. మండల కమిటీ సభ్యులు పొడకంటి వెంకట నరసయ్య, రుద్రాక్షలు నరసింహచారి, రుద్రాక్షల సత్యనారాయణ చారి, నంబూరి నాగేశ్వరావు , రాచకొండ రాము పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన తప్పనిసరి : వైరా ఏసీపీ






**ఖమ్మం, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** ప్రజల సహకారం రోడ్డు భద్రతలో కీలకమని వైరా ఏసీపీ సారంగపాణి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రాణనష్టాన్ని నివారించేందుకు పోలీస్ శాఖ చేపట్టిన "అరైవ్ అలైవ్" ప్రత్యేక కార్యక్రమం ద్వారా"సురక్షితంగా గమ్యం చేరడం" "ప్రాణాలతో ఉండటం" అనే లక్ష్యంతో వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్, సీట్‌బెల్ట్ ప్రాముఖ్యతపై బోనకల్ పోలీస్ స్టేషన్ లో సర్పంచులు, వైస్ సర్పంచులు, స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను గుర్తుపెట్టుకొని ప్రజల్లో భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని సూచించారు. అదేవిదంగా మద్యం సేవించి వాహనం నడప డం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. ప్రయాణం చేసేటప్పుడు వాహనదారులు తీసుకునే జాగ్రత్తలు సురక్షితమైన గమ్యానికి రక్ష అని అన్నారు. కార్యక్రమంలో మధిర రూరల్ సిఐ మధు, ఎస్సై వెంకన్న పాల్గొన్నారు.

## బాధ్యతతో సురక్షితమైన ప్రయాణం సాగించాలి




**ఖమ్మం, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** ప్రతి ఒక్కరూ బాధ్యతతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితమైన ప్రయాణం సాగించాలని ఇన్స్పెక్టర్ బాలకృష్ణ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ నిర్వహిస్తున్న మూడోవ విడత అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని టౌన్ ఏసీపీ రమణమూర్తి పర్యవేక్షణలో ఎన్టీఆర్ సర్కిల్ లో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. అతివేగం.. మద్యం మత్తు.. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో రహదారులు నెత్తురోడుతుండగా విలువైన ప్రాణాలు కోల్పోయి, బాధిత కుటుంబాల్లో విషాదం అలుముకుంటోందని అన్నారు. పోలీస్ శాఖ జిల్లాలో రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై దృష్టి సారించిందని, కాబట్టి తమవంతు భాధ్యతగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు.


## వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ విస్తృత పర్యటన



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం), మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** 21 వార్డు లో చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ పర్యటించి ఈ సందర్భంగా నిన్న ఉదయం అనారోగ్యంతో మరణించిన చీమల వెంకయ్య కుటుంబ సభ్యులను కలిసి వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. అదేవిధంగా 25న మరణించిన గజ్జి రాజేశ్వరి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ పర్యటనలో భాగంగా వికలాంగులను , వితంతువులను, వృద్ధులను కలిసి వారి సమస్యలను తెలుసుకుని వారికి న్యాయం చేసే విధంగా ఉన్నతాధికారులతో మాట్లాడుతానని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం 21 వార్డులో మిరియాల లావణ్యకి మంజూరై. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ గృహాన్ని పరిశీలించి పనులు ఎక్కడ వరకు జరిగాయో తెలుసుకొని త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో వార్డుకౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్ ,21 వ వార్డు కౌన్సిలర్ నీలాపు రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ సలీం ,సుమిత్ర, చంటి, శామ్యూల్ కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో గ్రామసభ నిర్వహించాలి

### ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామసభ నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





**ఖమ్మం, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** పండుగ వాతావరణంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ గ్రామసభ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామసభ నిర్వహణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాసరెడ్డిలతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2న ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించాలని అన్నారు. గ్రామసభ నిర్వహణలో అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని అన్నారు. మండల స్థాయి అధికారులను వివిధ గ్రామ పంచాయతీల్లో నిర్వహించే గ్రామసభలలో పాల్గొనేలా ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల ప్రత్యేక అధికారులు కూడా గ్రామసభ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా ప్రతినిధులందరు గ్రామ సభల్లో పాల్గొనే విధంగా ఆహ్వాన పత్రికలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతి గ్రామ పంచాయతీకి గత 2.5 సంవత్సరాల కాలంలో అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన ప్రింటెడ్ మెటీరియల్ అందించాలని కలెక్టర్ తెలిపారు. అభయహస్తం గ్యారంటీ పథకాలు, సన్న బియ్యం సరఫరా వంటి అనేక పథకాలకు సంబంధించిన వివరాలు గ్రామ సభలో ప్రజల ముందు వినిపించాలని అన్నారు. పండుగ వాతావరణంలో గ్రామ సభలు జరగాలని, దానికి అనుగుణంగా ఎల్.ఈ.డి. స్క్రీన్, సౌండ్ సిస్టం, స్టేజీ డెకరేషన్ ఉండాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర గీతంతో గ్రామ సభ ప్రారంభం అవుతుందని, అనంతరం సీఎం సందేశం, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాల వివరాలు తెలియజేయడం, వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియ ేయడం, లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవడం, ప్రజా ప్రతినిధుల సందేశంతో కార్యక్రమం ఉండాలని తెలిపారు. గ్రామ పంచాయతీ సభ నిర్వహణకు ప్రతి గ్రామానికి బడ్జెట్ వచ్చిందని, ఈ నిధులు వినియోగిస్తూ గ్రామసభ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, పంచాయతీ అధికారి ప్రత్యేకంగా గ్రామ సభల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె.శ్రీనివాస రావు, తదితరులున్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి: కలెక్టర్



**ఖమ్మం, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన పి.నాగుల్ మీరా తమ గ్రామంలో వారం రోజులుగా పిచ్చి కుక్కలు తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, ఇట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ/ ఎంపిఓ లకు రాస్తూ వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె.శ్రీనివాసరావు, తదితరులున్నారు.

## అంతర్జాతీయ జీరో వేస్ట్ డే పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్



**ఖమ్మం, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి అంతర్జాతీయ జీరో వేస్ట్ డే పోస్టర్‌ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో వైల్డ్ లైఫ్ చాలా పెరిగిందని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అధికంగా వాడటం వల్ల వైల్డ్ లైఫ్ దెబ్బతింటుందని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ జీరో వేస్ట్ డే భారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీరో వేస్ట్ కాన్సెప్ట్ పై ఉచితంగా ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ నివారిం చడం, తడి, పొడి చెత్త వేరు వేరుగా సేకరించడం, రీ యూజబుల్ బాక్స్, బాటిల్స్ వినియోగం వల్ల చాలా మంచి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్‌లో ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ విజేతలకు బహుమతుల ప్రధానం

**ఖమ్మం, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** స్థానిక స్మార్ట్ కిడ్జ పాఠశాలలో ఇంటర్నేషనల్ ఒలంపియాడ్స్‌లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సోమవారం మెడల్స్ ప్రధానం చేశారు. ఇంటర్నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారు గణితం, సైన్స్, ఇంగ్లీష్ ఒలంపియాడ్ పరీక్షలను గతంలో నిర్వహించారు. ఈ ఒలంపియాడ్స్ లో 60 మంది చిన్నారులు తమ ప్రతిభ పాఠవాలతో విజేతలుగా నిలవడంతో సోమవారం పాఠశాలలో జరిగిన బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో చిన్నారులకు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మెడల్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ... తమ పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో వ్యక్తిగత శ్రద్ధతో నిరంతరం ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి పోటీలలో తమ పాఠశాల చిన్నారులు విజేతలుగా నిలిచి పాఠశాల ఖ్యాతిని ఇనుమడింప చేస్తున్నారని తెలిపారు. గణితం, సైన్స్, ఇంగ్లీష్ విభాగాలలో అత్యున్నత ప్రతిభావంతులుగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.



## లోక్ అదాలత్ ద్వారా 6572 కేసులు పరిష్కారం : సీపీ




**ఖమ్మం, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** ల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 6572 కేసులు పరిష్కారమయ్యాయని, 77 సైబర్ క్రైమ్ కేసుల్లో 36 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేశారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన 6572 కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు-764, ఈ పెట్టి కేసులు-1837, డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు- 3971, సైబర్ కేసులు -77 పరిష్కరిం చడం ద్వారా 36,47,338/- రూపాయలు బాధితులకు అందజేశారని తెలిపారు. రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవ గాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని జీవో ప్రతుల దగ్ధం



**ఖమ్మం, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** మేడే కార్మికులు తమ రక్తం చిందించి సాధించుకున్న కార్మికుల హక్కులను బిజెపి ప్రభుత్వం ఒక కాలం పోటుతో రద్దు చేసిందని టియుసిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి జి.రామయ్య అన్నారు. టియుసిఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ఖమ్మం బైపాస్ రోడ్ లో టియుసిఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించి నాలుగు లేబర్ కోడ్స్ జీవో ప్రతుల్ని దగ్ధం చేశారు. అనంతరం రామయ్య పాల్గొని మాట్లాడుతూ... బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక రకాల చట్టాలను ఒక కలం పోటుతోని నరేంద్ర మోడీ ప్రభుత్వం రద్దు చేసింది, ఈ చట్టాలను రాష్ట్రంలో అధికారం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయనని అసెంబ్లీలో తీర్మానం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కార్మికులను కట్టు బానిసలుగా చేస్తున్నటువంటి నాలుగు లేబర్ కోడ్స్ వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటంలో భాగస్వాములు కావాలని వారు కోరారు. టియుసిఐ ఖమ్మం ఏరియా కమిటీ కార్యదర్శి కే.శ్రీనివాస్ మాట్లాడుతూ... మార్బుల్ హమాలీల వేతన ఒప్పందం ఏప్రిల్ రెండో తారీకు నాటికి ముగుస్తున్నది వారికి ధరలు కనుగుణంగా వేతనాలు పెంచాలని యాజమాన్యం తక్షమే కార్మిక సంఘాలతో చర్చలు జరిపి కార్మికులకు వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సివై పుల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల అశోక్, నాయకులు బొమ్మకంటి రమేష్, ములకలపల్లి లక్ష్మీనారాయణ, వెంకన్న, దాసు, తిరపయ్య, సైదులు, రామరాజు, శోభన్, ఆనందరావు, సురేష్, తదితరులున్నారు.

## బ్లాక్ డేను విజయవంతం చేయాలి

### హమాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొక్కు సారంగపాణి



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 1న కార్మిక సంఘాలు తలపెట్టిన బ్లాక్ డేను విజయవంతం చేయాలని ఐ ఎఫ్ టి యు అనుబంధ తెలంగాణ హమాలి, ప్రత్యేక మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కొక్కు సారంగపాణి పిలుపునిచ్చారు. సోమవారం ఇల్లందు మండల పరిధిలోని ముకుందాపురం క్యాంపు సెంటర్లో ఏర్పాటు చేసిన హమాలీల జనరల్ బాడీలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను తెలంగాణలో అమలు చేయబోమని కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో తొండల సర్వయ్య, ఐలు ఉప్పలయ్య, కోరం నాగేష్,జె. సురేష్,సైదులు తదితరులు పాల్గొన్నారు

## తై బజార్ 2లక్షల 15వేలు



**గోవిందరావుపేట, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ తై బజారు వేలంపాట సోమవారం ఇన్చార్జి ఎంపీడీవో మమత ఆధ్వర్యంలో నిర్వహించారు. గోవిందరావుపేట గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ తాటి సాంబశివరావు వేలంపాటలో పాల్గొని 2 లక్షల 15 వేల రూపాయలకు థాయ్ బజారు దక్కించుకున్నారు. సాంబశివరావు ఇన్చార్జి ఎంపీడీవో మమత, స్థానిక సర్పంచ్ జోగా నాయక్, ఉప సర్పంచ్ పెండెం శ్రీకాంత్ శాలువాతో సన్మానం చేశారు.

## పినపాక పీహెచ్‌సీలో ప్రత్యేక ఆరోగ్య శిబిరం

### 216 మందికి వైద్య సేవలు



**పినపాక, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రత్యేక ఆరోగ్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని ప్రత్యేక అధికారి తాతారావు, పినపాక సర్పంచ్ అలివేలు, తహసీల్దార్ గోపాల కృష్ణ ప్రారంభించారు. ఈ శిబిరంలో మొత్తం 216 మంది రోగులు వైద్య సేవలు పొందగా, అందులో పురుషులు 75 మంది, మహిళలు 141 మంది ఉన్నారు. మొత్తం 28 పరీక్షలు నిర్వహించారు. విభాగాల వారీగా చూస్తే ఆర్థోపెడిక్ విభాగంలో 36 మంది, పిల్లల వైద్య విభాగంలో 8 మంది, కంటి వైద్య విభాగంలో 21 మంది, జనరల్ మెడిసిన్‌లో 90 మంది, ప్రసూతి ఒ గైనకాలజీ విభాగంలో 61 మంది సేవలు పొందారు. ఈ శిబిరం ద్వారా గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరిగిందని పినపాక మెడికల్ ఆఫీసర్లు దుర్గా భవాని, వేణు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిపుణులైన వైద్యులు, మెడికల్ ఆఫీసర్లు, ఆర్బీఎస్కే బృందం, సూపర్వైజర్లు, ఎంఎల్హెచ్‌పీలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి కేసులలో నిందితుడిపై పీడీయాక్ట్ నమోదు



**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** బూర్గంపాడు మండలం సారపాక గ్రామానికి చెందిన షేక్ మున్వర్ తండ్రి షఫీ గంజాయి అక్రమ రవాణా చేస్తున్నందుకు 2024,2025 సంవత్సరాలలో బూర్గంపాడు పోలీస్ స్టేషన్ నందు రెండు (02) కేసులు, 2024 లో లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ నందు (01) కేసు, 2024లో ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్లో (01) కేసు నమోదు చేయడం జరిగింది. చివరిగా 2025 ఏప్రిల్ నెలలో దుండిగల్ పిఎస్ లో 98 కేజీల గంజాయిని సరఫరా చేస్తూ దొరకగాఅక్కడ కూడా కేసు నమోదు చేయడం జరిగింది. ఈ ఐదు కేసులలో షేక్ మున్వర్ మొత్తం 287 కేజీల గంజాయిను సరఫరా చేస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నందున అతనిపై పిట్ ఎన్డిపిఎస్ యాక్ట్ (పీడియాక్ట్) కొరకు పాల్వంచ డిఎస్పీ ఆర్.సతీష్ కుమార్ సూచనలతో సీఐ కె.సతీష్ ప్రతిపాదించగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పర్యవేక్షణలో ప్రతిపాదిత ఆధారాలను క్షుణ్ణంగా పరిశీలించి సీఐడి అడిషనల్ డీజిపి చారు సిన్హా ఐపిఎస్ 16.02.2026 నాడు డిటెన్షన్ ఆర్డర్ (నిర్బంధ ఉత్తర్వులు) ను జారీ చేయగా 18.02.2026 నాడు డిటెన్షన్ ఆర్డర్ ప్రతులను షేక్.మున్వర్ కు అందజేసి చేసి అతనిని చర్లపల్లి సెంట్రల్ జైలుకు తరలించారు. 17.03.2026 తేదీన అడ్వైజరీ బోర్డు (సలహా మండలి) షేక్ మున్వర్ పై వచ్చిన నిర్బంధ ఉత్తర్వులపై విచారణ జరిపి భౌతిక, సాంకేతిక ఆధారాలను పరిశీలించి, పిట్ ఎన్డి పిఎస్ (పిడియాక్ట్) యాక్ట్ ను సమర్థిస్తూ సంవత్సర కాలం చర్లపల్లి జైల్లో నిర్బంధించాలని ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ప్రస్తుత సమాజంలో ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని, ప్రజల ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావాన్ని చూపించే గంజాయి లాంటి మాదక ద్రవ్యాలను సేవించినా, సరఫరా (రవాణా) చేయడం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, వారిపై ఉన్నతాధికారుల ఆదేశాలతో పీడియాక్ట్ లను నమోదు చేయడం జరుగుతుందని సీఐ సతీష్ తెలిపారు. అంతేకాకుండా పట్టుబడిన నిందితులు గంజాయి అక్రమ రవాణా ద్వారా సంపాదించిన ఆస్తులను కూడా కోర్టు ఉత్తర్వులతో జప్తు చేయడం జరుగుతుందని తెలియజేశారు.

## దేశ అంతర్గత భద్రతకు వెన్నుముక సీఏపీఎఫ్

### రాజ్యసభలో ఎంపీ వద్దిరాజు



**ఖమ్మం, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (సీఏపీఎఫ్) దేశ అంతర్గత భద్రతకు వెన్నుముక వంటివని సీఆర్పీఎఫ్, బీఎస్ఎఫ్, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్, ఐటీబీపీ, ఎస్ఎస్బీ తదిరత బలగాలు దేశ సరిహద్దులను కాపాడటం, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనడం, చట్టవ్యవస్థను పరిరక్షించడం వంటి కీలక బాధ్యతలను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తున్నాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు. "కేంద్ర సాయుధ పోలీస్ బలగాల సాధారణ పరిపాలన బిల్లు -2026పై"రాజ్యసభలో సోమవారం జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. అయితే, ఈ బలగాల పరిపాలనా వ్యవస్థ ఇప్పటివరకు విభిన్నంగా, సంక్లిష్టంగా, కొంతమేర పాత పద్ధతుల్లో కొనసాగుతున్నదని ఎంపీ రవిచంద్ర అభిప్రాయపడ్డారు. ఆ బలగాలకు వేర్వేరు నియమాలు, నిబంధనలు ఉండటం వల్ల అయోమయం, ఆలస్యం, పనితీరు లోపాలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తీసుకువచ్చిన బిల్లు చాలా ముఖ్యమైనది, కీలకమైనది ఎంపీ రవిచంద్ర చెప్పారు. నియామకాలు, సేవా నిబంధనలు, బదిలీలు, పదోన్నతులు, క్రమశిక్షణ వంటి విషయాలలో ఒకే విధమైన వ్యవస్థను తీసుకు వచ్చేందుకు ఈ బిల్లు ద్వారా వీలవుతుందని ఎంపీ వద్దిరాజు వివరించారు. బలగాలన్నింటిలో ఒకే విధమైన నియమాలు ఉండటం వల్ల సమన్వయం మరింత మెరుగుపడుతుందని ఆయన చెప్పారు. సిబ్బంది నిర్వహణలో స్పష్టత రావడమే కాక జవాన్లలో మరింత ఉత్సాహం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. నిర్ణయాల ప్రక్రియ వేగవంతం అవుతుందని, పారదర్శకత, బాధ్యత మరింత బలపడుతుందని ఎంపీ రవిచంద్ర అన్నారు. అయితే, ఈ బిల్లును అమలు చేసే సమయంలో కొన్ని ముఖ్యమైన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా జవాన్ల సంక్షేమం, మానసిక ఆరోగ్యం, కుటుంబ సహాయం, పని-జీవిత సమతౌల్యం, సరైన సెలవుల విధానం, ఆధునిక శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం అవసరమని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. అలాగే, ఫిర్యాదులు స్వీకరించడం, వాటిని సకాలంలో పరిష్కారించే వ్యవస్థ బలంగా ఉండాలని, రాష్ట్రాలతో సమన్వయం ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందని ఎంపీ వద్దిరాజు సూచించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర అనుభవాన్ని ఉదాహరణగా చూపిస్తూ, తమ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలనలో భద్రతా వ్యవస్థను ఆధునీకరించడానికి తీసుకున్న చర్యలను వివరించారు. అవసరమైన ఆధునిక వాహనాలు, ఆయుధాలు సమకూర్చడమే కాక సర్వైలెన్స్, ఇంటెలిజెన్స్ వ్యవస్థల ద్వారా నక్సలిజం వంటి సమస్యలను సమర్థవంతంగా నియంత్రించగలిగినట్లు ఎంపీ రవిచంద్ర చెప్పారు. ఈ బిల్లు సరైన మార్పులతో అమలు చేసినట్టయితే దేశ భద్రతను మరింత బలపరుస్తుందని, జవాన్ల మనోబలాన్ని పెంచుతుందని ఆయన అన్నారు.

## ధాన్యం కొనుగోలుపై కలెక్టర్ సన్నాహక సమావేశం





**ఖమ్మం, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** యాసంగి (రబీ) 2025-26 ధాన్యం కొనుగోలు పక్కాగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన యాసంగి (రబీ) 2025-26 సీజన్ ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... ప్రస్తుత యాసంగి సీజన్ నుంచి ధాన్యం కొనుగోలు వివరాలతో పాటు రైతులకు జరిగే చెల్లింపులను కూడా రెగ్యులర్ గా మానిటర్ చేయడం జరుగుతుందని, రైతులకు చెల్లింపు జరిగినప్పుడే మన బాధ్యత పూర్తవుతుందని అన్నారు. ఐకేపి ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులకు చెల్లింపులు ఆలస్యం అవుతున్నాయని, దీనిని ఇంప్రూవ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యం వెంటనే కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు వెంటనే తరలించి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. ఐకేపి నిర్వాహకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ప్రత్యేకంగా రివ్యూ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గన్ని బ్యాగులు మిల్లర్ల నుంచి పూర్తి స్థాయిలో సేకరించాలని కలెక్టర్ అన్నారు. ధాన్యం రవాణా వాహనాలు సరిగ్గా ఉండేలా చూడాలని, ప్రతి వాహనానికి జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. అకాల వర్షాల వల్ల పంట నష్టం కాకుండా కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన తేమ యంత్రాలు, ఇతర ఇన్ ఫ్రా అందుబాటులో ఉందో లేదో క్రాస్ చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైస్ మిల్లర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేరా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. గత అనుభవాలు దృష్టిలో ఉంచుకుని ఇబ్బందికరమైన కేంద్రాలలో ఎటువంటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాబోయే వారం రోజులలో పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ... కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన టార్పాలిన్ ఎత్తు ప్రాంతంలో పెట్టాలని అన్నారు. వేసవి ఉష్ణోగ్రత పెరుగుతున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు నీడ ఉండే విధంగా టెంట్ ఏర్పాటు చేయాలని, రైతులు ఎవరికీ వడదెబ్బ తగలకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రతి కోనుగోలు కేంద్రం వద్ద నోటీస్ బోర్డు ఏర్పాటు చేసి అందుబాటులో ఉన్న గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు టోకెన్ జారీ చేయాలని, గన్ని బ్యాగుల వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.పుల్లయ్య, డిసిఓ గంగాధర్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ.అలీం, మండల ప్రత్యేక అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జులు, అధికారులు, తదితరులున్నారు.

## ఓపెన్ స్కూల్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** ఓపెన్ స్కూల్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 27 వరకు జరిగే తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఎస్.ఎస్.సి., ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఖమ్మం జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు, ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ... ఖమ్మం జిల్లాలో 8 పరీక్షా కేంద్రాలలో 1594 మంది అభ్యర్థులకు ఓపెన్ 10వ తరగతి పరీక్షలు, 1755 మంది అభ్యర్థులకు ఓపెన్ ఇంటర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.ఎన్.ఎస్. సెక్షన్ పెట్టాలని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని అన్నారు. ప్రశ్నా పత్రాల తరలింపుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఉండాలని అన్నారు. పరీక్ష కేంద్రం వద్ద ఏఎన్ఎంలతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు అనువుగా బస్సులు నడిచేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, టాస్ జిల్లా కో-ఆర్డినేటర్ కే.మంగపతి రావు, సూపరింటెండెంట్ చావా శ్రీనివాస్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, పోలీస్, ఎన్పిడిసిఎల్, సంబంధిత అధికారులు, తదితరులున్నారు.

## ప్రతి నెల రెండు మెడికల్ బోర్డులను నిర్వహించాలి



**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) మార్చి 28 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఉద్యమ బాట. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మాజీ మంత్రి. కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి పిలుపుమేరకు ఈరోజు ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు నిరసన తెలిపి జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. దేశ అభివృద్ధికి తమ ప్రాణాలను పణంగా పెట్టి పని చేస్తున్న బొగ్గు గని కార్మికులు అనారోగ్యంతో బాధపడుతూ డ్యూటీలు చేయలేక పోతున్నారు. డ్యూటీలకు హాజరు కాకపోవడం వల్ల జీతం రాక. అప్పుల పాలవుతున్నారు. కుటుంబాన్ని పోషించలేకపోతు న్నారు .దేశంలోని ఇతర పరిశ్రమలకు భిన్నంగా బొగ్గు గని కార్మికులు పనిచేస్తున్నారు. పని స్థలాలు కాలుష్యం తో ప్రమాదాలతో నిండి ఉంటాయి. దీన్ని దృష్టిలో పెట్టుకొని గతంలో తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన సింగరేణి ఉద్యోగులకు తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ వారసత్వ ఉద్యోగాలను కల్పించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వాలు కుట్రపూరితంగా వారసత్వ ఉద్యోగులను రద్దుచేసి సింగరేణి కార్మిక కుటుంబాలకు తీరని ద్రోహం చేశారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత సాహసోపేతంగా తిరిగి కారుణ్య నియామకాల పేరిట కార్మికుడి వారసులకు ఉద్యోగాలను పునరుద్ధరించారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సింగరేణి కార్మికులకు ప్రతినెల లో రెండు మెడికల్ బోర్డ్ నిర్వహించి అధిక సంఖ్యలో కారణ్య ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. అదేవిధంగా ఏఐటియుసి, ఐ ఎన్ టి యు సి సంఘాలు కూడా సింగరేణి ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారు వీరి మాటలు నమ్మిన కార్మికులు మోసపో యారు. గత సంవత్సర కాలంగా మెడికల్ బోర్డు నిర్వహించకుండా కార్మికుల జీవితాలతో సింగరేణి యజమాన్యం రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమా డుతున్నది . కారుణ్య నియమకాలలో అవినీతి,, అక్రమాలు జరిగాయని వీటిపై ఏసీబీ, విజిలెన్స్ విచారణ చేస్తాం అన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించారు. విచారణ పేరుతో . కానీ విచారణ పేరుతో మెడికల్ బోర్డు నిర్వహణకు నిలిపి వేయడం సరైనది కాదు. తక్షణమే మెడికల్ బోర్డు నిర్వహించి అర్హులైన వారందరినీ అన్ ఫిట్ చేసి వారి వారసులకు ఎలాంటి జాప్యం లేకుండా ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. కార్యక్రమంలో ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్, మున్సిపాలిటీ 13 వార్డ్ కౌన్సిలర్ దండు సారయ్య, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబి, ఎండి షాకీర్, ముఖేష్ పాసి, ఇమ్రాన్, సత్యనారాయణ, మహేష్ పాల్గొన్నారు.

## 'మన ఇసుక వాహనం' మొబైల్ యాప్ ప్రారంభించిన కలెక్టర్



**ఖమ్మం, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** పారదర్శకంగా ఇసుక సరఫరా కోసం మన ఇసుక వాహనం మొబైల్ యాప్ రూపకల్పన చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, మన ఇసుక వాహనం మొబైల్ యాప్ ను అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఏప్రిల్ 1 నుంచి మన ఇసుక వాహనం మొబైల్ యాప్ అమలులోకి వస్తుందని అన్నారు. గతంలో ఫిజికల్ కూపన్ ద్వారా ఇసుక తరలింపు జరిగేదని, దీనివల్ల కొన్ని అవకతవకలు జరిగే ఆస్కారం ఉండేదని, అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు ప్రభుత్వం మన ఇసుక వాహనం మొబైల్ యాప్ ప్రవేశ పెట్టిందని, దీని ద్వారా ప్రతి అంశం ఆన్ లైన్ ద్వారానే ఉంటుందని అన్నారు. ఇసుక ఎవరికి అవసరం ఉన్న యాప్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేయాల్సి ఉంటుందని, సమర్పించిన దరఖాస్తు మేరకు ప్రత్యేకమైన క్యూ ఆర్ కోడ్ వస్తుందని, దాని ప్రకారం సంబంధిత లబ్ధిదారులకు డెలివరీ చేసే విధంగా యాప్ తయారు చేశామని అన్నారు. జిల్లాలో ఇక నుంచి ఇసుక సరఫరా ఫిజికల్ కూపన్లు జారీ చేయడానికి వీలు లేదని, దీనిపై తహసిల్దార్లకు ప్రత్యేకమైన సర్కులర్ జారీ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సామాన్యులు కూడా వినియోగించే విధంగా మన ఇసుక వాహనం మొబైల్ యాప్ తయారు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, భూగర్భ,గనుల సహాయ సంచాలకులు ఆర్.సాయినాథ్, వివిధ శాఖల అధికారులు, తదితరులున్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ఫ్యామిలీ క్లబ్







**హనుమకొండ, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** హనుమకొండలోని నక్కలగుట్టలో గల శ్రీ చైతన్య పాఠశాల- 1 బ్రాంచిలో సోమవారం సాయంత్రం ఫ్యామిలీ క్లబ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఫ్యామిలీ క్లబ్ లో పాఠశాల విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఫ్యామిలీ క్లబ్‌కు హాజరైన తల్లిదండ్రులకు మానసిక, శారీరక ఉల్లాసం కోసం ఆట పాటల పోటీలు నిర్వహించినారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ సీమ మాట్లాడుతూ.... విద్యార్థుల చదువు, క్రమశిక్షణ పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని మరియు విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో ముఖ్యమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాలల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం చేతన్, ఆర్ ఐ మనోహర్ జోనల్ కోఆర్డినేటర్ శివ కోటేశ్వరరావు, స్కూలు ప్రిన్సిపల్ సీమ, ఇన్చార్జి సుప్రియ, ప్రైమరీ ఇన్చార్జి అనిత, ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




## యోగాతో జీవితంలో ప్రశాంతత

**చిట్యాల, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** యోగాతో మాత్రమే జీవితంలో ప్రశాంతత నెలకొంటుందని అనేక సమస్యలకు యోగా పరిష్కారం చూపుతోందని వ్యాధులను నయం చేసి ఆరోగ్యంను పెంచుతుందని చిట్యాల ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ నాలుగవ వార్డు సభ్యులు తౌటం నవీన్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో వెల్నెస్ సంస్థ రామచంద్ర మిషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధ్యాన దినోత్సవ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో యోగ కార్యక్రమాలు నిర్వహించడం ఆనందదాయకమని వారు తెలిపారు. ప్రతి ఆదివారం మండల కేంద్రంలో ఉచితంగా నిర్వహించే యోగ శిక్షణ తరగతులను ప్రజలు వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యోగా శిక్షకులు మాధవి అభ్యాసకులు చింతల రమేష్ రంపీసా రవీందర్ లాండే శంకర్రావు అంకం నరసయ్య ప్రసాద్ భూలక్ష్మి మల్లయ్య సదానందం సామల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా రైతన్నల హక్కు



**చిట్యాల, ఫిబ్రవరి 30 (పీపుల్స్ డైరీ) :** రైతులు యాసంగి పంటల కోసం అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి పంటలు పండిస్తున్నారని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా కింద పంట పెట్టుబడి సాయాన్ని మిగతా మొత్తం నగదును విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేసి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని రైతు భరోసా రైతన్నల హక్కు అని ఎమ్మార్పీ ఎస్ టీఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎకరానికి 6 వేల చొప్పున రెండు పంటలకు పెట్టుబడి సాయం అందిస్తామన్న ప్రభుత్వ హామీని వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. యాసంగి పంట పెట్టుబడి సాయం డబ్బులను డిసెంబర్లో విడుదల చేయవలసి ఉండగా నేటి వరకు కేవలం ఎకరానికి 6 వేలు మాత్ర మే రైతు భరోసా నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. మిగతా రైతు భరోసా డబ్బులను కనుక ప్రభుత్వం విడుదల చేయకపోతే రైతన్నలు పంట పెట్టుబడి సాయం కోసం ఎరువులను కొనుక్కోవడానికి అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందని రైతులు అప్పుల పాలు కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది అన్నారు.

## కెటిపిపిలో 'సెకండ్ స్టేజ్' కి బ్రేక్...!

**600 మెగావాట్ల యూనిట్‌లో ఉత్పత్తి నిలిపివేత**

**బాయిలర్ ట్యూబ్ లీకేజీతో విద్యుత్ ఉత్పత్తికి బ్రేక్**

**రోజుకు రూ.2 కోట్ల నష్టం**



**గణపురం, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలోని కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో రెండో దశ 600 మెగావాట్ల ప్లాంట్‌లో సోమవారం విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. బాయిలర్ ట్యూబ్‌లు లీకేజీ కావడం వల్ల యూనిట్‌ను అత్యవసరంగా నిలిపివేయాల్సి నిలిపివేశారు. ఈ పరిణామంతో విద్యుత్ ఉత్పత్తికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. రోజుకు సుమారు రూ.2 కోట్ల వరకు నష్టం వాటిల్లే పరిస్థితి నెలకొనడంతో అధికార వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇదిలా ఉండగా, సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించి యూనిట్‌ను మళ్లీ ప్రారంభించేందుకు సాంకేతిక బృందాలు యుద్ధ ప్రాతిపదికన మరమ్మతు పనులు చేపట్టాయి. త్వరలోనే ఉత్పత్తి పునఃప్రారంభం అవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ ఇడ్లీ దినోత్సవం



**మట్టెవాడ, మార్చి 30 (పీపుల్స్ డైరీ):** వరంగల్ నగరంలోని డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఇడ్లీ దినోత్సవం సందర్భంగా రామన్నపేటలోని గాంధీ హోటల్ నిర్వాహకులను సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా గత 50 సంవత్సరాలుగా ఇడ్లీ కొట్టు పెట్టి 8మందికి జీవనోపాధి కల్పిస్తున్న ప్రసిద్ధి గాంచిన గాంధీ హోటల్ నిర్వాహకుడైన గాంధీని, సహాయకుడు సతీష్ లను ఘనంగా శాలువాలతో సత్కరించారు. డాక్టర్ ఆడెపు రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ఇడ్లీని ఫైబర్ ఆహారంగా భావించవచ్చని, ఇది తేలికగా జీర్ణమయ్యే ఆహారం అని అన్నారు. అలాగే ఏ విధమైన జబ్బుల వారైనా తీసుకోవడానికి ఏ విధమైన ఇబ్బంది ఉండదు. జీరో కొలెస్ట్రాల్ తో, ఆవిరితో తయారు చేసే అల్పాహారం ఇడ్లీ అని, ఇది సురక్షితం తేలికైన ఆహారం అని ఆయన వివరించారు. కార్యక్రమంలో ఆర్గనైజర్ శ్రవణ్, సభ్యులు నల్ల సత్యనారాయణ, రామ శ్రీనివాస్, పడిశాల రాజు, హోటల్ వర్కర్లు సంధ్య, శాంతి, యశోద, లావణ్య, మాధవి, సుగుణ, పద్మ, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రత కోసమే పోలీసుల ప్రత్యేక చొరవ

**ప్రజా సేవలో పోలీస్ శాఖ మరో ముందడుగు**

**పసరలో భారీ స్థాయిలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం**




**ములుగు, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** ములుగు జిల్లా, పసర లో సోమవారం.రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ ప్రోగ్రామ్లో భాగంగా పసరలో ఉచిత కంటి చూపు వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ కేకన్ ఆదేశాల మేరకు, డీఎస్పీ కిషోర్ సూచనలతో, సీఐ దయాకర్ పర్యవేక్షణలో పసర ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. పసరలోని ఎస్ఎస్ గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి శరత్ మాక్సి విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ వరంగల్ వైద్య నిపుణుల బృందం సహకారం తో. ఈ శిబిరంలో సుమారు 560 మంది డ్రైవర్లు, వాహన యజమానులు, యువత, వృద్ధులు, గ్రామస్తులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు నిర్వహించిన పరీక్షల అనంతరం 300 మందికి ఉచితంగా కళ్ల అద్దాలు పంపిణీ చేశారు. మరో 200 మంది రోగులను ప్రత్యేక వైద్య పరీక్షలు, శస్త్రచికిత్సల కోసం ఉన్నత ఆసుపత్రులకు రిఫర్ చేశారు. ఈ కారకానికి ముఖ్యఅతిథిగా ములుగు డిఎస్పి కిషోర్ సార్. పసర సిఐ దయాకర్, ఎస్ఐ తాజుద్దీన్‌లు మాట్లా డుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో కంటి చూపు కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా డ్రైవర్లు కంటి ఆరోగ్యంపై నిరం తరం శ్రద్ధ వహించాలని సూచించారు. సరైన చూపు లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. శిబిరం నిర్వహణలో పోలీస్ సిబ్బంది, వైద్య బృందం సమన్వయంతో సేవలు అందించగా, ప్రజలు పెద్ద ఎత్తున స్పందిం చడం విశేషం. ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంలో కీలకంగా నిలిచింది. కంటి వైద్య పరీక్ష శిబిరానికి హాజరైన వారికి భోజన సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కిషోర్. సి ఐ. దయాకర్. ఎస్ఐలు తాజుద్దీన్. కమలాకర్. జగదీష్. పసర తాడ్వాయి మండలం నార్లాపూర్ పోలీసు స్టేషన్ ఆంజనేయులు. సతీష్.శరత్. సిబ్బంది, స్థానిక సర్పంచ్ ఉప సర్పంచ్. వైద్యులు కల్పన, శ్రీజ. వైద్య సిబ్బంది. పోలీస్ సిబ్బంది డ్రైవర్‌లు వాహన యజమానులు వృద్ధులు యువత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**ఏప్రిల్ 8 నుంచి నిరవధిక సమ్మెకు పిలుపు - కెటిపిపి వద్ద ధర్నా పోస్టర్ ఆవిష్కరణ**



**గణపురం, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని చెల్పూర్ గ్రామంలోని కేటీపీపీ ప్రధాన గేటు వద్ద తెలంగాణ రాష్ట్ర విద్యుత్ ఆర్టిజన్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు సోమవారం ఆర్టిజన్ కార్మికులు భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. కేటీపీపీ గేటు ఎదుట నినాదాలతో మారుమోగించిన కార్మికులు తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సందర్భంగా వచ్చే నెల 4వ తేదీన నిర్వహించనున్న భారీ ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను రాష్ట్ర జెన్కో చైర్మన్ జక్కుల రమేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆర్టిజన్ కార్మికుల సమస్యలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఆర్టిజన్ కార్మికుల విద్యార్హతలను పరిగణనలోకి తీసుకుని కన్వర్షన్ ప్రక్రియను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏపీఎస్ఈబీ నిబంధనలను అమలు చేయకపోవడం వల్ల కార్మికులు అన్యాయానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న కార్మికులను వెంటనే ఆర్టిజన్లుగా గుర్తించి, వారికి తగిన హక్కులు, సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వం, యాజమాన్యం తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటికే ఏప్రిల్ 4న భారీ ధర్నాకు సిద్ధమవుతున్నామని, అయినా స్పందన లేకపోతే ఏప్రిల్ 8వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగుతామని స్పష్టం చేశారు. కార్మికుల హక్కుల కోసం ఈ పోరాటం కొనసాగుతూనే ఉంటుందని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ చిలువేరు మల్లయ్య, కో-చైర్మన్ మామిండ్ల నాగరాజు, కో-కన్వీనర్ రెడ్డి ప్రణయ్, కెటిపిపి జెఏసీ చైర్మన్ నరదాసు కృష్ణ, కన్వీనర్ ఇనుగాల కుమార్, కో-చైర్మన్లు ఓనపకాల సంపత్ కుమార్, శిరీష్ కుమార్, వైస్ చైర్మన్ కే. నాగరాజు, జాయింట్ సెక్రటరీలు ఓ. మహేష్, ఎం. అనిల్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు శ్రీధర్, ఏ. శ్రీనివాస్, ట్రెజరర్లు జె. మహేందర్, బొచ్చు శంకర్, భూమయ్య, వేణుగోపాల్ రావు, కుంట మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



## బోడగుట్ట భూమిని కాపాడాలి : మల్లేష్

**చిట్యాల, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** మండలంలోని తిరుమలాపూర్ గ్రామ శివారులోని 59 సర్వే నెంబర్ లో బోడగుట్ట భూమి 18 ఎకరాల 24 గంటల భూమి 2017, 2018 లో అక్రమంగా ప్రభుత్వ భూమిని పట్టా చేసుకొని శ్యాంసుందర్ రెడ్డి నాది భూమి అంటూ గుట్టను ఇతరుల వ్యక్తులకు అక్రమంగా అమ్ముకొని వారి మీద పట్టా చేసి వారు నాది భూమి అంటూ ప్రైవేట్ సర్వేలతో హద్దులు ఏర్పాటు చేసుకోవడం కోసం భూమ్మీదికి పోతున్నారని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం బోడగుట్ట ప్రాంతాన్ని రైతులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అది ఒక గుట్ట సహజ సంపద ప్రజల వనరులు అలాంటి దానిని అక్రమంగా పట్టా చేసుకున్న సదరు వ్యక్తుల యొక్క పట్టాలను రద్దుచేసి తక్షణమే చిట్యాల తాసిల్దారు జిల్లా కలెక్టర్ సర్వే నిర్వహించి ఎంత భూమి తేలుతుందో ఆ భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులను ఆయన డిమాండ్ చేశారు. తక్షణమే రెవెన్యూ సిబ్బంది ఆ భూమిని సర్వే నిర్వహించి గుట్ట భూమిలో అక్రమంగా ఆక్రమించుకుని పట్టా చేసుకున్న వ్యక్తుల యొక్క పట్టాలను రద్దుచేసి పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి ప్రభుత్వ రెవిన్యూ బోర్డు ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. గ్రామ ప్రజలతో గుట్ట యొక్క భూములను సిపిఐ ఎంఎల్ భూపాలపల్లి జిల్లా కమిటీ నుండి సందర్శించారు. ఆ భూమిని కాపాడకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జన్నెసురేష్ కొంక హనుమంతు వెంకట అప్పయ్య గద్దల భద్రయ్య గద్దల రాజు వార్డు మెంబర్ కొర్రె సత్యం వార్డ్ మెంబర్ జన నరసయ్య గుర్రం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇంకెన్నాళ్లీ అక్రమ అరెస్టులు

**శాయంపేట, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అసెంబ్లీ ముట్టడిలో భాగంగా తెలంగాణ ఉద్యమకార్ల ఫోరం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పొడి శెట్టి గణేష్, ఉద్యమకారుల ఫోరం శాయంపేట మండల అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి రవీందర్, హనుమకొండ జిల్లా యూత్ అధ్యక్షుడు కొమ్ముల శివ ,శాయంపేట టౌన్ అధ్యక్షుడు రంగు మహేందర్, యూత్ మండల అధ్యక్షుడు ముంజాల నాగరాజు, మండల ఉపాధ్యక్షుడు ఎండి రఫీ ,మండల కార్యదర్శి రాజ్ మహమ్మద్ ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోడి శెట్టి గణేష్, మండల అధ్యక్షుడు ఇమ్మడిశెట్టి రవీందర్, యూత్ జిల్లా అధ్యక్షుడు కొమ్ముల శివ మాట్లాడుతూ ఇంత భయం ఎందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ నాయకులకు తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని తెలం గాణ కోసం కొట్లాడి తెలంగాణ తెచ్చినోళ్ళకు కనీస గౌరవం లేకుండా పోతుందని తెలంగాణ ఉద్యమకారులకు ఇస్తానన్న హామీలు గౌరవ వేతనం ఇంటి స్థలం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని 420 హామీలు ఇచ్చి ఆరు గ్యారెంటీలని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు రెండున్నర సంవత్సరాలు అవుతున్న కూడా ఏ ఒక్క హామీ అమలు చేయకుండా తెలంగాణ ఉద్యమకా రులను అక్రమ అరెస్టులు చేస్తూ రాక్షసానందం పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మీడియా ద్వారా తెలియజే స్తున్నాము రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీకి రేవంత్ సర్కార్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన బిల్లు ఏ వర్గానికి కూడా సరైన న్యాయం చేస్తలేదని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజా పాలన చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.



## అసెంబ్లీ ముట్టడికి వెళ్తుండగా అరెస్ట్!

**తెలంగాణ ఉద్యమకారులపై ముందస్తు చర్యలు**



**గణపురం, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఉద్యమకారులను గణపురం పోలీసులు సోమవారం ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుని, వారిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టులపై ఉద్యమకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, తమ న్యాయమైన డిమాండ్లను అణచివేయడం సరైంది కాదని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అరెస్టు అయిన వారిలో బిఆర్ఎస్ జిల్లా నాయకుడు గంజి జన్నయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు హఫీజ్, మామిండ్ల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## హామీలు నిలబెట్టాలని అడిగితే ముందస్తు అరెస్టులా?

**తెలంగాణ ఉద్యమకారుడు యుగేందర్**

**చిట్యాల, మార్చి 30 (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఎన్నికల ముందు ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని,మేనిఫెస్టోలో పేర్కొన్న వాగ్దానాలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఉద్యమకారులు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యమకారుడు జన్నె యుగేందర్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా జన్నె యుగేందర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పద్ధతిలో తమ హక్కుల కోసం పోరాడుతున్న ఉద్యమకారు లను అణిచివేయడం సరైంది కాదన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఫోరం డిమాండ్ చేశారు. ముందస్తు అరెస్టులు చేసి ఉద్యమాలను అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. తమ హక్కుల సాధన కోసం చివరివరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT SATYANARAYANA PRINTERS, H.NO.4-6-144, TILAK ROAD, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA, STATE. PUBLISHED AT H.NO. 10-3-488, OPP: RTC WORK SHOP, KARIMNAGAR-505001, KARIMNAGAR DISTRICT, TELANGANA STATE,
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com